Reg. No. 1118.
315426
Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా
Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, TUESDAY, 21-7-42 * No. 109

భారత స్వాతంత్ర్యమును మిత్రమండలి రాజ్యాలు అంగీకరించవలెను: అనంతరం ఇతరవివరముల గూర్చి రాయబారములు జరుపవచ్చునని రాష్ట్రపతి ప్రకటన

యుద్ధకాలములోనే పరిష్కారము జరుగుటకు అవకాశము

మిత్రమండలి రాజ్యముల పూచీని కాంగ్రెసు శ్రద్ధతో పరిశీలించును

ఢిల్లీ, జూలై 20:—

నేటిదినము వార్ధా తీర్మానంగురించి పత్రికావిలేఖరులు అడిగిన ప్రశ్నలకు మవులాన అజదుగారు ఈక్రింది విధంగ ప్రత్యుత్తర మొసగితి:—

ప్రశ్న:— గాంధిమహాత్ముడున్నూ జవహరలాలు గారున్నూ వార్ధా తీర్మానమును గురించి చేసిన ప్రకటనలను చదివినవారిలో కొందరు "యిటుపైని బ్రిటనుదొరతనమువారికిన్నీ కాంగ్రెసునాయకులకున్నూ రాయబారములు జరుగుటకు అవకాశములేదు" అని అంటున్నారు. వీరి కిటువంటి అభిప్రాయము కలుగుట కాధారమేమైనా వున్నదా?

మౌలానా:— "స్వాతంత్ర్యమును బడయుటకు ఇండియాకు గల హక్కునుగురించి రాయబారాలు జరుగుట కవకాశము లేదీ లేనినూటనిజమే. భారతస్వాతంత్ర్యం ప్రధానమైన సిద్ధాంతముగనక దీనికి మిత్రమండలివారు అంగీకరించక తప్పదు.

యుద్ధము ముగిసేవరకు ఇండియాలో పరిపాలనను జరుపుటనుగురించి అవలంబించవలసిన పద్ధతి వార్ధాతీర్మానములో చాలా స్పష్టముగానే తెలుపబడెను. దీనిని గురించి రాయబారాలను జరుపుట కవకాశమున్నది. ఇటువంటివిషయములను ముఖ్యముగా రాయబారాలద్వారా పరిష్కరించుకోవలెను.

మిత్రమండలిరాజ్యాల పూచీ

ప్రశ్న:—ఇండియాకు స్వాతంత్ర్య మియ్యబడునని పూచీపడుతూ మిత్రమండలివారు వెంటనే వక్రప్రకటన చేసినయడల మీరు దేనిని ప్రధాన సిద్ధాంతముగా భావిస్తున్నారో దానికి సంతృప్తి కలుగుతుందా?

మౌలానా:—వారుచేసే ప్రకటనయొక్క స్వరూపము మీద దానిలోని విషయములమీదను యిది ఆధారపడి వుంటుంది. మీరుతెలిపిన ప్రకటనవంటి ప్రకటనను మిత్రమండలివారు చేసినయడల భారతకాంగ్రెసు సంఘమువారు దీనినిగురించి సంపూర్ణమైన శ్రద్ధతో తప్పకుండా ఆలోచిస్తారు.

బొంబాయి సభ అనంతరము ఉద్యమము ప్రారంభమగును

జయరాందాసు దౌలతురాంగారి అభిప్రాయము

సూరతు, జూలై 20:—

భా. కాం. కార్యసంఘ సభ్యులలో ఒకరైన జయరాందాసు దౌలతరాంగారీలాగు చెప్పారు:—"వార్ధా తీర్మానమువీద అన్ని రాష్ట్రీయ కాంగ్రెసు సంఘముల వారున్నూ తమఅభిప్రాయములను బొంబాయిలో ఆగస్టు నెల 7వ తేదీని భారతకాంగ్రెసు సంఘ సభ ప్రారంభము కాక పూర్వమే తెలుపవలెను. అటుపైని తెలుపడము అనవసరమే. భారతకాంగ్రెసుసంఘసభలో వార్ధా తీర్మానము ఆమోదించబడినయెడల ఆ సభ జరిగిన పిమ్మట కొద్దిరోజులలోనే దేశమందంతటా సమష్టిసత్యాగ్రహము ప్రారంభించబడును.

మౌలానాఅజదుగారి సింధుప్రయాణం

మౌలానా అజదుగారు నేడురాత్రి ఢిల్లీనుంచి లాహోరు వెళ్లారు. లాహోరునుంచి కరాచీకివెళతారు. ఆగస్టునెల మొదటివారములో బొంబాయిలో భారత కాంగ్రెసు సంఘముల సభలు ప్రారంభమవుతాయి. మౌలానాగారు రానాటికి బొంబాయి చేరుతారు. అవకాశంవున్నయెడల మౌలానాగారు కరాచీనుంచి కలకత్తావస్తారు. కలకత్తానుంచి బయలుదేరి ఆగస్టునెల 8వ తేదీని బొంబాయి చేరుతారు.

లాహోరులో స్వాగతము

లాహోరు, జూలై 21:—

మౌలానా అబ్దులకలాం అజదుగారు ఢిల్లీనుంచి యీవాళ పొద్దున్న లాహోరు వచ్చారు. రైలుస్టేషనువద్ద మియాను ఇష్టికరుద్దీను, ఫిరోజుసేనసాహెబు, మౌలానా దౌలాయుద్దీను ఖుజనవిగార్లు మొదలైన కాంగ్రెసు నాయకులున్నూ, యితరులున్నూ మౌలానా అజదుగారికి స్వాగతమిచ్చారు.

అజదుగారి అస్వస్థత

మౌలానా అజదుగారికి కొద్దిగా జ్వరము వచ్చింది. అందువల్ల నేడు కరాచీవెళ్లరు.

యుగోస్లావు గోరిల్లాల విజయము

కాంజికపట్టణ ప్రవేశము

పౌరుల స్వాగతము

లండను, జూలై 20:—

యుగోస్లావు గోరిల్లాలు కాంజికపట్టణంలోనికి దారిచేసుకొని ప్రవేశించారు- అని బెల్గ్రేడువార్తను మాస్కోరేడియో ప్రసారించినది.

గోరిల్లాలకు పౌరులు ఉత్సాహపూర్వకముగ స్వాగత మిచ్చారు. జూలై 8, 9 న ఆ పట్టణంబయట జరిగినయుద్ధంలో గోరిల్లాల పటాలం గెలిచినది. కడపటి వాణి మరఫిరంగి నూడును నుగ్గుపట్టి నాశనంచేయుటకు కాంజికపౌరులు గోరిల్లాలకు తోడ్పడిరి.

కాంజిక్ పట్టణము పరాజెవోకు 50 మైళ్లలోనున్నది. పరాజెవో-కాంజిక్ మధ్య ప్రదేశమున ఎక్కువ జర్మనులు లేకుండ గోరిల్లాలు అడ్డి వేసిరి. కాంజిక్-మాస్టార్ మధ్య నుండిన 12 మైళ్ల స్థలము మాత్రమున్ని గోరిల్లాలు పూర్తిగా నాశనం చేసిరి. కాంజిక్‌లో జర్మనులు నుండి పట్టుకొన్న ఆహారపదార్థములను ఆకలిబాధ నొందుచుండిన ప్రజలకు పంచిపెట్టిరి. 25 వైద్యే ఇంబులుకూడ గోరిల్లాలకు గురికినవి.

గోరిల్లాలు మరోకోటిపోద్దున ఒక పట్టణమునుకూడ పట్టుకొనిరని ఆ పంతి తెలిపెను.

మోర్సుబీపై శత్రువిమానదాడి

లండను, జూలై 21:—

ఆస్ట్రేలియాలోని మిత్రమండలి సైన్య ప్రధాన కార్యాలయంవారు నేడు (సుంగళవారం) ఇట్లు ప్రకటించిరి:—

మెల్బోర్న్:—26 శత్రు బరువు బాంబర్లు 15 ఫైటర్ల రక్షణతో వచ్చి ఒక విమానాశ్రయంపై దాడి జరిపినవి. నష్టము అల్పము.

న్యూగినీ ప్రాంతము:—మిత్రమండలి విమానములు పరిశీలనమాత్రమే జరిపినవి.

ఎక్కువ జర్మనులు లేకుండ గోరిల్లాలు అడ్డి వేసిరి. కాంజిక్-మాస్టార్ మధ్య నుండిన 12 మైళ్ల స్థలము మాత్రమున్ని గోరిల్లాలు పూర్తిగా నాశనం చేసిరి. కాంజిక్‌లో జర్మనులు నుండి పట్టుకొన్న ఆహారపదార్థములను ఆకలిబాధ నొందుచుండిన ప్రజలకు పంచిపెట్టిరి. 25 వైద్యే ఇంబులుకూడ గోరిల్లాలకు గురికినవి.

గోరిల్లాలు మరోకోటిపోద్దున ఒక పట్టణమునుకూడ పట్టుకొనిరని ఆ పంతి తెలిపెను.

మీరు ఆరోగ్యవంతులుగానున్న
పని ఎక్కువైనప్పటికి ఆయాసము గలుగదు
ARP
ఈనోస్
"ఫ్రూట్ సాల్ట్"ను
ప్రతి ప్రాతఃకాలము మొట్టమొదట సేవించుడు.
డాక్టర్లు ఈనోస్‌ను సిఫారసుచేయుదురు.

యు. కె. సి. సి.

ఎగుమతివ్యాపారమునకు ప్రత్యేక సౌకర్యాలు

ఇండియా వర్తకసంఘ అధ్యక్షుని తీవ్ర విమర్శ

లాహోరు, జూలై 20:—

లాహోరులో భారతీయ వాణిజ్యమండలి సమావేశమందు అధ్యక్షులు సర్దారు పి. యస్. సోధ్భాన్సుగారు నేటి సాయంకాల ముపన్యసించుచు ఇట్లు చెప్పిరి.

ప్రభుత్వమువారి సహాయాదరణముల నొసంగి పోషించి అభిమానించుచున్న యునైటెడ్ కింగడం కమ్మర్షియల్ కార్పొరేషను అను పెద్దవ్యాపారపు కంపెనీవారికి ప్రభుత్వమువారు సకలసౌకర్య సదుపాయములను చేయుచున్నారు. సరకులనుమతులు రవాణా చేయుటకై కావలసిన లైసెన్సులు అందరి దరఖాస్తులకంటె వారిదరఖాస్తులనుఅగ్రగణ్యముగా భావించి మంజూరుచేయుచు, నావల కేవులత్రెంపులు వగైరా సౌకర్యములన్నియు వారికి గవర్నమెంటువారు చేయుచున్నారు. ఆ కంపెనీవారికి పెట్టుబడిద్రవ్యం విశేషంగ ఉండుటవల్ల బ్రహ్మాండమైన భాక్రిప్రమాణంలో సరకుబేరం చేసికొనుచున్నారు. సరకుబేరం చేయుటలో వారు జేపోటీ వ్యాపారం చేయుచున్నారు వారు ఇండియాలో గవర్నమెంటు నిర్ణయించినదరలకు మణుగు 1-కి రూ. 11-0-0 లు చొ॥ చక్కెరకొని, పరిషియాలో మణుగు 1 కి.రూ. 32 లు లేదా రూ. 37 చొ॥ అమ్ముచున్నారు. ఈవిధంగా వ్యాపారము యావస్తువారే మింగివేయుటవల్ల యీదేశములోని యితర రవాణావర్తకులు వారిపోటీధాటికి నిలువలేక వ్యాపారము చేయజాలకున్నారు.

ఒక్కచక్కెరకేకాదు, గోధుమలు, ధాన్యములు, నూనెలు వగైరా సరకులకుకూడా, పైజెప్పిన సర్వమంబాలా వ్యాపారము చేయుచున్నారు.

అందువల్ల భారత దేశములోని విదేశవ్యాపారవర్తకపు కంపెనీలు స్వతంత్రంగా వ్యాపారంచేయలేక పైజెప్పిన యూనైటెడ్ కింగడం కమ్మర్షియలు కార్పొరేషను ద్వారా వ్యాపారంచేయవలసిన పనుచున్నవి.

ఇటువంటి సర్వస్వామ్య వ్యాపార సౌకర్యములను వారికి కలుగజేయుట ఎంతమాత్రము ప్రోత్సహింపదగినదికాదు. ఇట్టి వ్యాపారం ప్రోత్సహిస్తే వస్తువుల నెలలు చాలా హెచ్చగలవు. విదేశవ్యాపారంచేయు స్వదేశీ వర్తకులకు చాలా నష్టదాయకముగా నున్నది గనుక అట్టి స్పెషలు సౌకర్యములను ఆ కంపెనీకి యివ్వకూడదు.

వైస్రాయికార్యవర్గమును విస్తరింపజేయుటవల్ల బ్రిటిష్ గవర్నమెంటువారు తమ ఆగస్టు ప్రకటనకే స్థిరాతీరంగా అనుచరించుచున్నారని విశదమగుచున్నది. వైస్రాయి కార్యవర్గంలో సర్ ఎడ్వర్డు బెంథాలుగారిని చేర్చుట చాలా గర్హింపదగిన విషయము.

ద్వితీయరంగం ఉపక్రమించాలి

రూజవెల్టుకు అమెరికను కార్మికుల విజ్ఞప్తి

వాషింగటను, జూలై 21:—

అమెరికాలోని న్యూయార్కులోని కార్మికసంఘసభ్యులు - సుమారు 10 లక్షల మంది తరఫున ఒక కమిటీవారు ప్రెసిడెంటు రూజవెల్టుకు విజ్ఞప్తి నొకటానిని పంపిరి.

ద్వితీయరంగమును ఉపక్రమించడం మిత్రమండలి రాజ్యాలకు మాత్రమేగాక, అమెరికా సంయుక్తరాష్ట్రములకు కూడా చాలా ముఖ్యావసరమైయున్నది.

బెల్జియంరాజుకు పుత్రోదయం.

బర్లిను, జూలై 20:—

బెల్జియనులరాజు లియపాల్డుకు కుమారుడు కలిగినాడని బ్రస్సెల్సులో అధికారప్రకటన ప్రకటింపబడెనని జర్మను వార్తాసంఘము తెలుపుచున్నది.

ఆ కుమారునకు అలెగ్జాండరు ఎమాన్యుయల్ మోరీ ఆల్బర్టు పేరిగల లియపాల్డు అని నామకరణం చేయబడెను.

1941లో లియపాల్డురాజు బెల్జియంలో ప్రవేశించి వ్యవహారాయ మంత్రిగ నుండిన ఒక సామాన్యకుటుంబీకుని కుమార్తె మేరీ లేన్సు అనునామెను వివాహమాడెను. లియపాల్డురాజు తాను యుద్ధఖైదీనని భావిస్తున్నాడు. అతనికుటుంబి కడపటి వార్త వచ్చునప్పుడు అతనిని బ్రస్సెల్సునకెలుపల లేదన్న రాజుమందిరములో నిర్బంధించునట్లు తెలిసినది. అతనికి మొదటి భార్యవల్ల ముగ్గురు కిల్లలు, జూలియానా చార్లట్టు రాకుమారి, బర్బారా, అల్బర్టు రాకుమారులు కలిగిరి. అతని మొదటి భార్య స్వీడిషురాకుమారి ఆస్ట్రిడ్. ఆమె 1935లో మోటారుప్రమాదంలో మరణించెను.

బ్రిటనులో శిక్షణ పొందుచున్న భారత యువకుడు



బ్రిటన్ యుద్ధకర్మాగారములలో శిక్షణపొందుచున్న భారతీయయువకులు బ్రిటన్ కుటుంబగృహములలో నివాస మేర్పరుచుకొనియున్నారు. ఒక యువకుడు తన ఇంటి యజమానురాలికి వంటపనులయందు తోడ్పడుటను ఈ దృశ్యము చూపుచున్నది.

అలామీన్ యుద్ధరంగము ప్రశాంతముగా నున్నది

మెర్సామట్రూపై బ్రిటిషు యుద్ధనావల దాడి

ఆరు వేలమంది శత్రుసైనికులు ఖైదీలుగా చిక్కిరి

కైరో, జూలై 20:—

ఈజిప్టులో అలామీన్ ప్రాంత యుద్ధరంగము చాలా ప్రశాంతముగా నున్నది. ఉభయపక్షసేనలును ఎక్కువగా కలియబడుటలేదు.

లండను, జూలై 20:—

ఖైదీలు

జూలై 12 తేదినుండి ఇంతవరకు 6 వేల మంది శత్రుసైనికులు ఖైదీలుగా పట్టుబడినట్లు బ్రిటిషు ప్రకటనవల్ల తెలియుచున్నది.

మధ్యభాగమున యుద్ధము

ఈజిప్టులో అలామీన్ ప్రాంత మధ్యభాగమున రువెయిసాట్ కొండదగ్గరనే పోరాటమెక్కువగా జరుగుచున్నదని లండన్‌లోని బ్రిటిషుప్రభుత్వాధికారులు చెప్పుచున్నారు.

రాయిటరు ప్రత్యేకవిలేఖరి వృత్తాంతమువల్ల ఈక్రింది సంగతులు తెలియుచున్నవి:—

"అలామీన్ ప్రాంత దక్షిణ భాగమున ఎల్‌టాకా శీఖరభూమివద్దను జెబెల్ కలాఖ్ వద్దనుఉన్న శత్రువుపై బ్రిటిషువారి శీఘ్రసంచార సామర్థ్యము గల సైనికవర్గములను పిరంగులును విజృంభణము చూపుచున్నవి.

ఉత్తర భాగమున ఆస్ట్రేలియను సైనికుల స్వల్పసంచలనముతప్ప వేరేచెప్పదగిన విశేషమేమియులేదు. ఇచ్చట గాలి దుమారము నేడు చాలా హెచ్చుగానున్నది. గాలికి పైకి లేచి త్రోసుకొనివచ్చిన ఇసుక పచ్చని మబ్బులవలెను నుండెను.

మొట్టమొదట అలామీన్ ప్రాంత యుద్ధరంగము ప్రశాంతముగా నున్నది. అప్పుడప్పుడు శత్రుసైనిక స్థావరములపై ప్రేల్చుచున్న బ్రిటిషు పిరంగులధ్వనియు, పొగాడుచేసి శత్రుసైనిక స్థావరములపై విసరించుకొలది భారతీయ సైనికదళముల గుండెయు తప్ప విశేషములు లేవు.

జర్మనులేలిచేసెదరు?

అన్నాబిస్టు వ్యాఖ్యానం:—" కడనిన 10 దినములనుండి ఈజిప్టుయుద్ధములో బ్రిటిషువారి శత్రువిదళన సామర్థ్యమును కనబరచుచున్నారు. వారిదే పైచేయిగా నున్నది. జర్మనుల తిరుగుదాడులవల్ల విపరీతమగు సయినికనష్టము తప్ప జర్మనులకు ఇతర ఫలితమేమియు కనుపించలేదు. అలెగ్జాండ్రియా వంకకు దూసుకొని పోవుటకుగాను శత్రువు తన యావత్తు సేనను తీసికొనివచ్చి ఇంతవరకు చేసిన ప్రయత్నముకన్న గొప్ప ప్రయత్నము చేయవలెను. లేదా, పంతతము బ్రిటిషు విమానదాడులకు లోనగుకుండజెనుకకు మరలవలెను. ఇప్పుడున్నచోటనే నిలిచియుండినచో బ్రిటిషువారివల్ల చాలానష్టము కలుగుచుండును. వెనుకకు మరలుట గౌరవమునకు హానికరము. కనుక జర్మను లెంతపాట పడిరైనను ఎన్నికష్టముల కోర్చిరైనను పురోగమనము సాగించుటకే యత్నింతురు కాబట్టి త్వరలో గొప్పజర్మను సంరంభ మేర్పడునని తలచుట కవకాశముకలదు."

రువెయిసాట్ కొండప్రాముఖ్యము

అలామీన్ ప్రాంత మధ్యభాగమున రువెయిసాట్ కొండకు ఎక్కువ ప్రాముఖ్యం కలదు. ఇది టెలెలెయిసా సమీపమునుండి అలామీన్ మధ్యభాగము వరకు వ్యాపించియున్నది. దీనిని పట్టుకొన్నవారికి అలామీన్ ప్రాంత మధ్యభాగమునిలవను, ఉత్తరభాగమునీదను పట్టుచిక్కుకు అందుకనియే ఇతరచోట్లకన్న ఇచ్చట పోరాటము ఎక్కువ తీవ్రముగానున్నది.

మెర్సామట్రూపై బ్రిటిషు యుద్ధనావల దాడి

బ్రిటిషు జాతీయశాఖవారి ప్రకటన:—"సోమవారంరాత్రి మెర్సామట్రూపట్టణపు

(4-వ పేజి చూడుడు)

కాంటనుపై విమానదాడి

జపాను విమానభూమిలో మంటలు

చైనా యుద్ధమున జపానీయ నష్టములు

చుంకింగు, జూలై 20:—

శనివారంనాడు జపానువారు బొత్తుగా ఏమరియుండగా కాంటనును మిత్రమండలి విమానములు మరల బాంబు చేసినవి. 50-60 జపాను విమానములు విమానభూమిలో గుమికూడి యుండగా చిక్కినవి.

దీనిని గురించిన అధికార ప్రకటన ఇంకా ఇట్లు తెలిపినది:—

"విమానముల మధ్య బాంబులు తగిలినవి. బాంబర్లు జెల్లిపోవునప్పటికి ఆరు మంటలు రేగుచుండెను. జూలై 19 న మిత్రమండలి విమానములు లింబ్యానులోని జపానుసైన్య ప్రధాన కార్యాలయముపై మరల బాంబులు వేసి, మంచి ఫలితములను సాధించినవి. లక్ష్యసమీపమున అనేకమంటలు బయలుదేరినవి. ఈ చర్యలకు వెళ్లిన మిత్రమండలి విమానమొక్కటి కూడ నష్టంకాలేదు."

జపానుసైన్య నష్టములు

సోమవారం రాత్రి చైనీయ అధికార ప్రకటన ఇట్లు తెలిపినది:—

తూర్పు కింయాంగ్సీలో శనివారంనాడు చైనీయులు తిరిగి పట్టుకొన్న హెంగ్ ఫెంగ్, ఇయాంగు నగరముల సమీపమున నున్న శత్రుసేనలను నిశ్శేషమొనర్చుపనులను సాగించినవి.

హెన్సు ఇంగ్లండు ప్రయాణ రహస్యం

సరిచేయడానికే హిట్లరు పంపాడు

మెక్సికోసిటీ, జూలై 20:—

ఉడాల్ఫు హెన్సును సంధి చేసుకొను సూచన చేయడానికి హిట్లరు ఇంగ్లాండుకు పంపించాడని నా నమ్మకముగా తెలిసినది. అతని కార్యము విఫలంకాగానే, హెన్ పిచ్చివాడనే కథను వ్యాపింపజేయడానికి జర్మను నాయకులు నిశ్చయించారు, అని బర్లినులో పూర్వం మెక్సికన్ మిలిటరీ అటాచీగానుండిన కర్నల్ ఆర్మాండో బెర్నార్డు ఇక్కడ పత్రికాప్రతినిధితో మాట్లాడుతూ చెప్పెను.- అని స్వతంత్ర ఫ్రెంచి వార్తాసంఘము ప్రకటించినది.

బయటిదేశాలలో నుండే జర్మనులలో నూటికి 90 మంది జర్మను రహస్యపోలీసుకు చెందినవారు, బర్లిననుండి నేరుగా వచ్చే ఉత్తరువులను కొనసాగించేవారు అని అతడు గట్టిగా తెలిపెను.

సం॥ రా॥ రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘసభ

లక్నో, జూలై 20:—

నేడు లక్నోలో పండిత జవహర్‌లాలు నెహ్రూగారి అధ్యక్షతక్రింద సంయుక్త రాష్ట్రముల రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘసభ ప్రారంభమయింది. ఉదయమున 9 మొదలు మధ్యాహ్నము 12 గంటల వరకు సభ మూడుగంటలసేపు జరిగింది. నేడు మధ్యాహ్నము మళ్లీ సభ జరుగుతుంది.

"వార్ధా తీర్మానము మొదలైన విషయములనుగురించి సభ్యులు చర్చించారు." భారతకాంగ్రెసు సంఘసభ్యులను భారత కాంగ్రెసుమహాసభప్రతినిధులను యెన్నుకోవలెనని భారతకాంగ్రెసు ప్రధానకార్యదర్శి యిటీవల సరుకులరను పంపాడు. కాని దేశంలో యిప్పుడేర్పడిన స్థితినిబట్టి చూస్తే యీ యెన్నికలిప్పుడు జరుగుతాయనితోచదు." అని సభ్యులు అభిప్రాయపడ్డారు అని తెలిసింది.

హెన్సు ఇంగ్లండు ప్రయాణ రహస్యం

సరిచేయడానికే హిట్లరు పంపాడు

మెక్సికోసిటీ, జూలై 20:—

ఉడాల్ఫు హెన్సును సంధి చేసుకొను సూచన చేయడానికి హిట్లరు ఇంగ్లాండుకు పంపించాడని నా నమ్మకముగా తెలిసినది. అతని కార్యము విఫలంకాగానే, హెన్ పిచ్చివాడనే కథను వ్యాపింపజేయడానికి జర్మను నాయకులు నిశ్చయించారు, అని బర్లినులో పూర్వం మెక్సికన్ మిలిటరీ అటాచీగానుండిన కర్నల్ ఆర్మాండో బెర్నార్డు ఇక్కడ పత్రికాప్రతినిధితో మాట్లాడుతూ చెప్పెను.- అని స్వతంత్ర ఫ్రెంచి వార్తాసంఘము ప్రకటించినది.

బయటిదేశాలలో నుండే జర్మనులలో నూటికి 90 మంది జర్మను రహస్యపోలీసుకు చెందినవారు, బర్లిననుండి నేరుగా వచ్చే ఉత్తరువులను కొనసాగించేవారు అని అతడు గట్టిగా తెలిపెను.

అమ్మకము

మూడు అంతస్తుల మేడ, కొట్లుసహా

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 3 అంతస్తుల మేడ వాకిలి ముందరకొట్లు సహా 25-8-1942 వ తేదీలోగా అమ్మబడును. బెజవాడ పూర్ణానందంపేటలో గోల్డన్ కేఫ్ అను పెద్ద బ్రాహ్మణ భోజన కాఫీహోటల్ వద్ద యున్నది. మంచికూడలి, వ్యాపారస్థలంలో యున్నది. మంచి అద్దెయు వచ్చును. వాకిలి ముందర ఖాళీస్థలముకూడా గలదు. ధర వగైరా అన్ని వివరములు తెలుసుకొనగోరు వారు ఈక్రింద చిరునామావారితో స్వయముగా వచ్చి మాట్లాడినగాని, లేక ఉత్తరములద్వారాగాని తెలుసుకొనగలరు.

దావులూరు కోటిసూర్యప్రకాశరావు,
వాణీనికేతనము,
(తాలూకా కచేరియెదుట మేడమీద)
గాంధీనగరం, బెజవాడ.

నోటీసు

అమలాపురం కాపురస్తులు శేటు వస్‌రాజ్ ప్రేమచందు గార్లవద్ద జనికిల్ల గ్రామకాపురస్తులు కొలికెట్టి పెదఅయ్యప్ప గారి కుమార్లు గంగాధర రంగారావుగారు మాకొట్టులో రొక్కం రు. 1630 లు బదులు పుచ్చుకొని రెండు తాకట్టుపద్దులువ్రాయించి యిచ్చి ఎన్ని పర్యాయములు లిఖితరూపకముగాను వ్యావహారికముగాను తగాయిదా పరిచినను విడిపించుకొని వెళ్లనందున పదరు పై రెండుపద్దులు తాలూకువస్తువులు 15-8-42 తేదీనుంచి పగలు 11 గంటల లగాయతు మా కొట్టువద్ద వేలంవేసి వచ్చిన సొమ్ములను జమ వ్రాయగా నిల్వయుండు బాకీ క్రమప్రకారం రాబట్టుకోబడును. మిగిలిన యిచ్చివేయబడును కనుక తెలియజేయడమైనది.

అమలాపురం 20-7-42 — వస్‌రాజ్ ప్రేమచందు తరపున (సం.) శేగులామచందు.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్ఆఫీసు: ఏలూరు.
శాస్త్రోక్తమైన, గుణవంతములయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.
కేటలాగు ఉచితము.

అసమానమైన

రేడియం ఎమరీ తగినగ్రేడ్ గ్రెయినులలో 10, 12, 14, 16, 18, 20, 30, 40, 50, 60, 70, 80, 90, 120, 150 & 200 మెష్ సప్లయి చేయబడును.

రేడియం ఎమరీ వైరుచుమిల్లులు, పిండి మరలు, ఎమరీపేపరు, ఎమరీగుడ్డ తయారు చేయుటకు, గ్రైండింగ్ వీల్సు, మెటల్ యండస్ట్రీ, అప్టికల్ యండస్ట్రీ, యెలక్ట్రోప్లేటింగ్, వాల్వుగ్రైండింగు మొదలైనవాటికి నుపయోగించును.

సోల్ ఏజంట్లు:— ఆనంద బ్రదర్సు,
గోరి బిడ్ నూర్ (మైసూరు సంస్థానం)

రేడియం ఎమరీ జనుపరుగుటకూడ దొరకును.
సౌత్ ఇండియా కార్పొరేషను (మద్రాస్) లిమిటెడ్,
ఎంమారి వీరయ్యవీధి, బెజవాడ.

FRENCH ART PHOTOES FREE
TAKEN FROM REAL LIVES OF YOUNG GIRLS IN VERY CHARMING & REAL POSES
SAMPLES AGAINST 7/8/- POSTAGE STAMPS WITH CATALOGUE FREE.
THE WEEKLY SOCIAL REFORMER P.O. SUBATHU SIMLA

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఆషాఢ శు॥ నవమి
1942 సం॥ జూలై 22 బుధవారం
సూ॥ వ ప 3-20 స్వా ప 9-12 వర్జ్యం ప 2-29 ము 4-0 కు.
శు॥ దశమి జూలై 23 గురువారం
సూ॥ వ ప 1-12 సా॥ ప 7-53 వర్జ్యం ప 11-39 మొ 1-9 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ జూలై 21 తేది
మంగళవారము

ఎగుమతి గుత్త వ్యాపారం

సర్దార్ పి. ఎస్. సద్భాన్సుగారు భారతవాణిజ్యసంఘ సమావేశమునకు అధ్యక్షత వహించుచు, ఇటీవల నీ దేశమున యునైటెడు కింగ్డం కమ్మర్షియలు కార్పొరేషనువారనుసరించుచున్న వర్తకపద్ధతుల గురించి చాల ఆందోళనను వెల్లడించిరి. పై కార్పొరేషను, మొదట, బొల్కను రాష్ట్రములయందు, వాణిజ్యపు గుత్తలను సంపాదించుకొని, ఆ దేశములలో దినదినము హెచ్చుచున్న జర్మను వాణిజ్య ప్రాబల్యమును నిరోధించుటకు బ్రిటిషు ప్రభుత్వముచే ప్రారంభింపబడెను. బొల్కను రాష్ట్రములు శత్రువశ మగుటతో నీ కార్పొరేషను తనవ్యాపారములను బొల్కనులనుండి, టర్కీ, ఈజిప్టు, పర్షియా మొదలగు మధ్య ప్రాచ్యదేశములకును ఇండియాకును మార్చుకొనెను. ఇది ఇంచుమించు బ్రిటిషు ప్రభుత్వ సంస్థ యగుటచే, ఆర్థిక వసతుల సంస్థ కెట్టిలోటునులేదు. ధనమేగాక బ్రిటిషుప్రభుత్వమువారి పలుకుబడి యంతయునుగూడ, వీరికి అండగనున్నది. అందుచే, సరకుల క్రయవిక్రయములయందును రవాణాసౌకర్యములయందును, ఇతర వర్తకులును, వాణిజ్య సంస్థలును ఈ కార్పొరేషనుతో పోటీ చేయ గల్గుట దుస్సాధ్యము.

ఈ కమ్మర్షియలు కార్పొరేషను వారిపుడు తమ వ్యాపారమును భారతదేశమునకు గూడ వ్యాపింపజేసుకొనుటవలన, దేశీయవర్తకుల వాణిజ్యము ఇంచుమించు అంతరించుచున్నది. పైకి ప్రకటింపకపోయినను, చక్కెర, గోదుమ మొదలగు అనేక పదార్థముల ఎగుమతుల సందర్భమున, నీ కార్పొరేషనువారికి గుత్త ఏర్పడుచున్నది. భారతీయుల వాణిజ్యమున కింకను మిగిలియున్న మధ్య ప్రాచ్యదేశములకు చక్కెరను గాని, గోదుమలు మొదలగు పదార్థములను గాని ఎగుమతి చేసుకొనుటకు భారతీయవర్తకులు అనుమతిని, రవాణాసౌకర్యములను కోరగా, అధికారులు, యునైటెడు కింగ్డం కమ్మర్షియలు కార్పొరేషనుబ్వారా రావలసినదని త్రిప్పి పేయుచున్నటుల దెలియుచున్నది. అనగా, ఈ సరకులను విదేశములకెగుమతి చేయదలచిన వర్తకులు, వానిని వై కార్పొరేషనునకే విక్రయింపవలసియున్నది. ఇది యిటులుండ, కార్పొరేషనువారే ఇట్టి సరకులను ఉత్పత్తిదారులనుండి స్వయముగ కొని, విదేశములకు గొనిపోయి విపరీతమగు ధరలకు విక్రయించుకొనుచున్నారు. ఉదాహరణకు చక్కెరను దీసుకొనుడు. కార్పొరేషనువారీ దేశమున చక్కెరను ఫాక్టరీలవద్ద మణుగు 1 కి రు 11 లకు కొని, పర్షియాలో రు 32 లేక రు 37 లకు విక్రయించుచున్నారు. ఈ పద్ధతివలన, న్యాయముగ భారతీయ వర్తకులకు రావలసిన లాభములు పోవుటయేగాక, ఎగుమతి వాణిజ్యము, విదేశీయ వర్తక సంస్థచేతుల లోనికి పోవుచున్నది. ఒకమారీ వాణిజ్య మితరుల చేతులలోనికి పోయినయెడల, దానిని తిరిగి దేశీయులు సంపాదించుకొనుట కష్టసాధ్యము. ఈ కార్పొరేషనువారు, పరిస్థితులుమారితమకు లాభకరముగగనుపడుచున్నయెడల పైసరకులను ఇండియాయందు కొనుట మాని, మరే ఇతర దేశమునందైనను కొనవచ్చును. అపుడీ దేశము క్రొత్త ఖాతాదారుల కొరకు వెతుకులాడవలసివచ్చును. ఇట్టి పరిస్థితులేర్పడకుండ దేశీయ వాణిజ్యమును కాపాడదలచిన భారత ప్రభుత్వాధికారులు విదేశీయ వర్తక సంస్థలకు ప్రత్యేక హక్కులనొసగు పద్ధతిని వెంటనే విరమింపవలసి యున్నది.

వ్యాఖ్యలు-విమర్శలు

—(*)—

"నైనావారిని, భారతీయులనూ, మలయా దేశస్థులనూ, జావాదేశీయులనూ ఇకమీదట మనం సమాన అంతస్థుగల మిత్రులుగా పరిగణించాలి. యూరోపియనులకు ఇదివరలో వుండే ప్రతిష్ఠపూర్తిగా ధ్వంసమైపోయింది. భారత రాజకీయనాయకులు చాలామంది బ్రిటనుకూ మధ్యవుండే విభేదాలు మరీ మరీ అధికమౌతున్నట్టు కన్పిస్తున్నా, భారతదేశం జపానుకు విరుద్ధమనీ, నైనాకు పరమ మిత్రమనీ మనం మరువరాదు" అని ఇండియానుంచి ఈ మధ్యనే ఆస్ట్రేలియాకువెళ్లిన సర్ బెర్ట్రాం స్టీవెన్సుగారు సిడ్నీలో మాట్లాడుతూ అన్నారు.

* * *

యుద్ధంవల్ల ప్రాక్పశ్చిమ ఖండాల్లో, ముఖ్యంగా ప్రాచ్యదేశాల్లో జరిగిన, జరుగనున్న మార్పులను సర్ బెర్ట్రాంగారు సూక్ష్మంగా గ్రహించగలిగారని పై మాటలవల్ల విశదంకాగలదు. ఇంతటనైనా యూరోపియన్ జాతులు ప్రాచ్యదేశాలవారికంటె తామగ్రగణ్యులమనేభావం త్యజించటం వుభయులకు మేలు.

భారతదేశంలో బ్రిటిషువారి అధికారం తొలగిపోవాలి అని కోరే భారతనాయకులు జపానును ఆభిమానిస్తున్నారనే దుష్ప్రచారం చేయసాగిన విదేశపత్రికలకూ విదేశవ్యాఖ్యాతలకూ సర్ బెర్ట్రాంగారి వాక్యాలు వివేకాన్ని కలగజేస్తాయని ఆశిస్తున్నాం.

* * *

జపాను మంచూకో - సైబీరియా సరిహద్దులకు బలయుతమైన సేనావాహినులను పంపుతున్నట్టు నమ్మదగిన వార్తలను బట్టి తెలుస్తున్నదని 'న్యూయార్క్ టైమ్సు' పత్రిక వ్రాస్తున్నది. రాస్టాఫ్, స్టాలిన్‌గ్రాడ్ మొదలైన ఆయువుపట్టులను జర్మనీ పశబరచుకోగలిగినట్టయితే జపాను రష్యాపై దాడిచేసేట్టుగా జపానుకూ, జర్మనీకి రహస్యమైన వొడంబడికవున్నట్టు వాషింగ్టనులో నమ్ముతున్నారట. ఈ నమ్మకం నిరాధారమని తోచెయ్యటానికి వీలులేదు. జపాను రష్యాకు చేసిన వాగ్దానాలను ప్రమాణాలుగ స్వీకరించటానికి అంతకన్నా అవకాశంలేదు.

* * *

ఫ్రాన్సుపడిపోవటానికి ముందు ఇటలీ ఏవిధంగా జర్మనీకితోడై పనుకనుంచి ఫ్రాన్సు డొక్కలో పొడిచిందో అలాగే రష్యాలో జర్మను పురోగమనాన్ని అవకాశంగా చూచుకొని జపాను రష్యాను వెనుకనుంచి దెబ్బతీయటానికి తలపడవచ్చు.

ఐతే, ఈ పరిస్థితిలో మిత్రరాజ్యాల కర్తవ్యం ఏమిటి? అక్షరాజ్యాలు ఒకటి కొకటి ఈ విధంగా తోడ్పడుతూవుంటే మిత్రరాజ్యాలవారు చేయగలిగిందేమీ లేదా?

రష్యాకు ఆయుధసరఫరా చేసినంత మాత్రాన సాలదనీ, రెండవపైపునుంచి బ్రిటను అమెరికాలు జర్మనీపై దాడిసాగించి రష్యాపైన వొత్తిడి సడలించవలసిందనీ రష్యనులు నెత్తినోరుబెట్టుకొని కొట్టుకుంటున్నారు.

బ్రిటను అమెరికాలు ఈ అవకాశాన్నిగాని, తమమిత్రునిగాని జారవిడవరని భావించవచ్చు.

* * *

సవర్ణ హిందువులు ఇంకా అస్పృశ్యతను పాటించడం డాక్టరు అంబేద్కరుగారికి కాదు హిందువులలో సంస్కరణాభిలాషులందరికీకూడా విచారం కలిగించకపోదు. కాని, వెనకటికంటె ఎన్నో రెట్లు అధికంగా హరిజనోద్ధరణ జరుగుతున్న విషయం ఎవ్వరూ కాదనలేరు. సాంఘికంగా హరిజనులస్థితి యిరవైయేండ్లక్రిందటికంటె ఇప్పుడెంతో బాగుపడింది. దేశంలో స్వపరిపాలన ఏర్పడి, ప్రభుత్వం జాతీయవాదుల చేతులలోకి వచ్చినట్లయితే అంటరానితనం పూర్తిగా నశించి, హరిజనుల ఆర్థిక, సాంఘికాభివృద్ధి జరగటానికి ఏవిధమైన ఆటంకం వుండదు.

* * *

అలాంటి పరిస్థితికి సహాయపడటానికి బదులు అంబేద్కర్‌గారు హరిజనులు నివసించటానికి ప్రత్యేకగ్రామాలు నిర్మించవలెననీ, హరిజనులకు ప్రత్యేక నియోజకవర్గాలుండవలెననీ కోరటం ఆశ్చర్యంగా తోపకమానదు. డా॥ అంబేద్కర్‌గారిప్పుడు రాజప్రతినిధి కార్యనిర్వాహకవర్గ సభ్యులుకూడానూ. భారతీయ సభ్యులందరూకలసి భారతజాతి సమగ్రతకు, జాతీయైక్యతకు తోడ్పడవలసిన దానికిబదులు ఈ విధంగా సాంఘికవిభేదాలను పెంపొందింపజూడటం సమంజసమేనా?

సింధుశాసనసభలోని కాంగ్రెసు సభ్యులు

రాజీనామా ఇవ్వవలెనని రాష్ట్రసంఘం తీర్మానము

కరాచీ, జూలై 20:—

నేడు కరాచీ మండల కాంగ్రెసు సంఘ సభ జరిగింది. ఆసభలో యీరీతిగా పక తీర్మానము చేయబడెను. "సింధుమంత్రి వర్గమువారిపుడుకాంగ్రెసువారి సిద్ధాంతముల ప్రకారము పనిచేయుట లేదు. కాంగ్రెసువారు నిర్ణయించిన కార్యక్రమమును కొనసాగించుటలేదు గనుక సింధులో శాసనసభలలో సభ్యులుగా వున్న కాంగ్రెసువారందరు ఆ సభలను వదలి వేయవలెను. దేశంలో మళ్లీ సత్యాగ్రహమును ప్రారంభించుటకుభారత కాంగ్రెసు సంఘంవారు కూడా నిశ్చయించిన యడల సింధులో కాంగ్రెసు వారందరున్ను సత్యాగ్రహములో పాల్గొనవలెను."

ఈ తీర్మానమునుగురించి సభలో ఆరు గంటలసేపు మిక్కిలి తీవ్రమైన చర్చ జరిగింది. వోట్లు పుచ్చుకోగా 18 మంది దీనికి అనుకూలముగాను 11 మంది ప్రతికూలముగాను వోటు చేశారు. తీర్మానము అధిక సంఖ్యాకులచే ఆమోదించబడెను.

ఈదుటలో ప్రపంచ రికార్డు నేర్పరచుట

రాబిన్ ఛటర్జీగారి చర్య

లాహోరు, జూలై 20-

చేతులు కాళ్లు కట్టుకొని ఎక్కువసేపు యీదే పోటీలో ప్రపంచపు రికార్డు అగు 60 గం॥ 38 నిమిషములు కాలమును రాబిన్ ఛటర్జీగారు నేటిరాత్రి 17 నిమిషములతో అతిక్రమించిరి. లాహోరు డి. ఏ. వి. కళాశాల కొలనులో వీరీ యత్నమునకుగడంగిరి. జూలై 20 తేదిరాత్రి 9-15 గంటలపుడు ఛటర్జీగారు 17 నిమిషములతో ప్రపంచపురికార్డునుదాటి నట్టిమీదట కొలనునుండి బయటవచ్చిరి. వారికి అతిఉత్సాహమగు స్వాగత మివ్వబడెను.

డా॥ అంబేద్కరుగారు

వైస్రాయి కార్యవర్గ సభ్యత్వమును స్వీకరించిరి

న్యూఢిల్లీ, జులై 20:—

డా॥ బి. ఆర్. అంబేద్కరుగారు గవర్నరు జనరలు కార్యవర్గ సభ్యత్వమును ఈ వారాన ఉదయము స్వీకరించారని యీదినం పాయంత్రం వెలువడిన ప్రత్యేక ఇండియా గెజిటు దెలుపుచున్నది.

బెంగుళూరులో వావెల్‌గారు

బెంగ్లూరు, జూలై 20:—

మైసూరు రెసిడెన్సీ యీక్రింది ప్రకటన గావించియున్నది.

ఘనతవహించిన భారత సర్వసేనాని సర్ ఆర్చిబాల్డు వావెల్‌గారు జూలై 17 తేదీని బెంగ్లూరుకు విచ్చేశారు. వారు రెసిడెన్సీలో బసచేసియున్నారు.

మేజరు కుమారమంగలం యుద్ధఖైదీ

మదరాసు, జూలై 20:—

తన కుమారుడు మేజరు కుమారమంగలం గారు తప్పిపోయినట్లును యుద్ధఖైదీ అయియుండవచ్చునని నమ్మబడుచున్నట్లును డా॥ సుబ్బరాయన్ గారికి వర్తమానం అందినది.

వరోనెజ్ ప్రాంతమున రష్యా విజయములు

సోవియటు సైనికుల తిరుగుపోట్లు బలీయమగుచున్నవి

రాస్టావుకు అపాయము

మాస్కో, జూలై 20:—

వరోనెజ్ యెదుట నున్న ముఖ్యతమమైన వంతెనను ఆదివారము రాత్రి సోవియటు సైనికులు వశపరుచుకొనిరి. 24 గంటల ఘోరపోరాటము జరిగినతరువాత వంతెనను జర్మనీవారి చేతులనుండి రష్యావారు లాగుకొనిరి

నిన్న రోజంతయు ఘోరయుద్ధము జరిగినమీదట వరోనెజ్ దక్షిణమున జర్మనులు నదియొడ్డుకు నెట్టివేయబడిరి.

వరోనెజ్ ప్రాంతమున చాలా వంతెనలు సోవియటు సైనికుల హస్తగత మయ్యెనని సోవియటు అధికారులు ప్రకటించిరి.

మాస్కో, జూలై 21:—

మంగళవారము ఉదయము మాస్కో రేడియో ఈ క్రింది విధముగా చెప్పెను:—

వరోనెజ్ వద్ద జరుగుచున్న డాన్ యుద్ధములో నూతనఘట్టము ప్రారంభమగుచున్నది. ఆధిక్యత రష్యావారిచేతులలోనికి వచ్చుచున్నకొలది సోవియటు సైన్యముల తిరుగుపోట్లు బలీయమగుచున్నవి. రాత్రింబవళ్లు ఘోరపోరాటము వెలసెనుచున్నది. సోవియటు సైనికులు క్రమక్రమముగా శత్రువులను పశ్చిమమునకు నెట్టివేయుచున్నారు. తమచేతినుండి జారిపోయిన ప్రదేశములను తిరిగి పట్టుకొనుటకై జర్మనులు ఆది, సోమవారములలో అనేక తిరుగుదాడులు గావించిరి. కాని జర్మనుల దాడులను సోవియటు సైనికులు మరలించి ఇంకా కొంతదూరము ముందుకు వెళ్లిరి.

జర్మనులు చెల్లాచెదరై పారిపోవుచున్నారు

లండన్, జూలై 20:—

మాస్కోయందలి రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

డాన్ నది తూర్పుతీరమున వరోనెజుకు దక్షిణముగా నున్న ఒక ముఖ్యజనావాసము నుండి ఆదివారమునాడు సోవియటు సైనికులు 75 వ జర్మన్ ఇన్‌ఫెంట్రీ డివిజనును పారదోలిరి. ఈ దళమునందలి హతశేషులు చెల్లాచెదరై, డాన్ నదిమీదుగా పారిపోయిరి. మూడు రోజులు ఘోరయుద్ధము జరిగినతరువాత జర్మనుల కీపరాభవము తటస్థించెను. ఈ యుద్ధములో డాన్ తూర్పు తీరమున నొక ముఖ్య జర్మను వంతెనవద్దనున్న మూడు జనావాసములను సోవియటు సైనికులు తిరిగిపట్టుకొనిరి. ఈరంగమునందలి ఒకానొక ప్రదేశమున ఒక చిన్న సోవియటు సైన్యము తిరిగి నదిదాటి పశ్చిమతీరముచేరి, అచ్చట శత్రువులతో పోరాడుచున్నది. 70 జర్మనుటాంకుల సహాయముతో నిన్న 6 వ, 7 వ హంగేరియను బ్రిగేడ్లు ముందుట్టుగా చేసినదాడులను ఈ సైన్యము మరలించెను. దాదాపు వేయిమంది శత్రువులు నశించిరి. 14 శత్రుటాంకులు పాడయ్యెను. శత్రువు వెనుకకు పోవలసినవాడయ్యెను.

జర్మనులకు సైనికులు తక్కువగుచున్నారు

మాస్కో, జూలై 20:—

వరోనెజ్ ప్రాంతమున జరుగుచున్న యుద్ధమును వర్ణించుచు, ప్రవదా పత్రిక విలేఖరి ఈక్రింది విశేషములు తెలుపుచున్నాడు:—

డిస్సిపోయిన తమ సైన్యములను, పశ్చిమతీరమున జర్మనులు పునర్నిర్మించుకొనుచున్నారు. కొత్త రిజర్వులను గూడ వారు తెచ్చుచున్నారు. సైనికులు తక్కువగా నుండుటచేత వరోనెజ్ ఉత్తరమున జర్మనులు తమస్థావరములను రక్షించుకొనుటకై ప్రేంచి మోటార్లపై నాధారపడవలసి వచ్చెను. కాని ఈ ప్రేంచిమోటార్లను పాడుచేసి సోవియటు సైనికులు ముందుకు వెళ్లుచున్నారు.

జర్మనులు ఆత్మరక్షణము గావించుకొనుచున్నారు

మాస్కో, జులై 21:—

అర్ధరాత్రిసమయమున సోవియటు అధికారులీక్రింది విధముగా ప్రకటించిరి:—

జులై 20 తేదిని మన సైనికులు వరోనెజ్ ప్రాంతమున శత్రువుతో ఘోరముగా యుద్ధముచేసిరి. ఇచ్చట శత్రువు ఆత్మరక్షణము గావించుకొనుచున్నాడు.

రాకసుసు రంగము

మాస్కో, జూలై 21:—

జులయి 20 తేదీన వరోషిలోవ్‌గ్రాడ్ ఆగ్నేయమున సోవియటుసైనికులు శత్రువుతో ఘోరముగా పోరాడిరని అర్ధరాత్రి సమయమున అధికారులు ప్రకటించిరి.

రాస్టావ్‌కు ఉపద్రవము

వరోషిలోవ్‌గ్రాడ్ రంగము విషయమై అనలిస్టు ఈ క్రింది విధముగా వ్రాయుచున్నాడు:— ఈరంగములో జర్మనులు ముందుకు వెళ్లుచుండుటవలన రాస్టావ్‌కు గొప్ప ఉపద్రవము కలుగుచున్నది. ఈ రంగములో మార్షల్ టిమెషెంకో సేనలను చుట్టుముట్ట జర్మనులు ప్రయత్నించిరి. కాని ఈ ఉపద్రవమును మార్షలు టిమెషెంకో తప్పించెను. జర్మనులకు ఆశ్చర్యము, కష్టము కలిగించుపనల నింకను మార్షలు టిమెషెంకో చేయవచ్చును.

(4-వ పేజి చూడుడు)



"మీ వైఖరి మాకు బోధపడుటలేదు"

వార్తాతీర్మానంపై డెయిలీ హెరాల్డు విమర్శ

బ్రిటిష్ కార్మికపక్షం సానుభూతిని కాంగ్రెసు కోల్పోవుచున్నదను సూచన

లండను, జూలై 21:—

బ్రిటిషు లేబర్ పార్టీవారి డెయిలీ హెరాల్డుపత్రికలో ప్రధాన వ్యాసములో భారత కాంగ్రెసు పార్టీవారిని గురించి ఈ లాగు వ్రాయబడెను:

"మానన్మిత్రులారా! మీరు మాపుకూడా ద్రోహముచేస్తున్నారు. చాలా సంవత్సరాలనుంచి బ్రిటనులో లేబర్ పార్టీవారు మీ పార్టీతో కలిసి పనిచేస్తూ వున్నందున మీ పార్టీవారికి అనేకలాభములు కలిగాయి. వాటి నన్నిటిని కూడా మీ రిప్పుడు తోసిపారేస్తున్నారు. నాగరికతకున్ను, ప్రజాప్రభుత్వ సిద్ధాంతమునకున్ను, ఇండియా దేశమునకున్ను కూడా మీరు గొప్ప హానిని కలుగజేస్తున్నారు. కాంగ్రెసుకు మిత్రులైన బ్రిటిషు లేబర్ పార్టీవారికి వార్తాలో యిప్పుడు మీ కార్యసంఘమువారు చేసిన తీర్మానము బొత్తిగా బోధపడదమువలేదు. ఇది మా పార్టీకి పూర్తిగా అగ్రాహ్యముగానే వున్నది.

అటుతరువాత కాంగ్రెసునాయకులు చేసిన ప్రకటనలనుబట్టి మేము గ్రహించవలసిన అంశమేది? ఇప్పటివరకు బ్రిటనుదేశీయులనే న్యాయస్థానములో మా పార్టీవారు గాంధిగారి పక్షమునే వాదిస్తున్నారు. గాంధిగారి యోగ్యతను సమర్థిస్తున్నారు. ఇప్పుడు ముఖ్యముగా గాంధిగారే చేస్తున్న ప్రకటనలకు మేమెలాటి అర్థమును చేసుకోవలెను? ముందు కలగబోయే ఫలితమును తెలిపే జోతిష్కుడున్ను కిస్లింగున్ను వాడుకొనుటకు సాహసించగల వాక్యాలలోకంటే కూడా గాంధిగారి సూచనలలోని వాక్యాలలోనే హింసపాదులు అనగా "ఆలాగు జరిగినట్టయితే నేను యీలాగు జరిగినట్టయితే నేను" అనే పదాలు మిక్కిలి హెచ్చుగా వున్నాయి. మీరిప్పుడు చేసిన నిర్ణయము ఇండియాలో కాయకష్టపడి జీవించేటటువంటిన్నీ పొలములను దున్నుకొని బ్రతికేటటువంటిన్నీ కోట్లకొలది సామాన్యప్రజలకు ఆమోదకరమైనదికాదు.

మీ పద్ధతులన్నీ అనుచితములుగానే వున్నాయి. అని మేము గట్టిగా నమ్ముతున్నాము. మేమీలాగు చెప్పడము అధిక ప్రసంగతనమని మీరు మమ్ములను నిందించుటకు మీకు పూర్తియైన హక్కు వున్నది. ఈ తీర్మానములో మీరు కోరిన మరతులేవీ కూడా ప్రస్తుతస్థితిలో నెరవేర్చబడుటకు సాధ్యమైనవికావు. వీటినిగురించి మీరు పట్టుదలను సడలనియెడల మీ ఆశయము వికలాంగమవుతుంది. మా పార్టీవారు మొదటినుంచీ భారతదేశస్వాతంత్ర్యమునుగురించి మీ పక్షమున వాదిస్తూనే వున్నారు. ఇటువంటి అవకాశము మాకు కలిగినందుకు మేము చాలా గర్వపడుతున్నాము. ఇటుపైని కూడా మేమీ విషయములో దీక్షగా పనిచేయగోరుతున్నాము. మీరిప్పుడు మీ నిర్ణయమును కొనసాగించేయడల బ్రిటనులో మా పార్టీకిపుడున్న పలుకుబడికి కూడా అవమానము కలుగుతుంది. అది యిటుపైని నిరుపయోగమవుతుంది. అంతటితో ముగియదు.

"మిత్రమండలివారి ఉదారము లైన ఆశయము కున్ను అల్పమైన జాతీయతయొక్క స్థానమునకున్నుగల భేదమును గుర్తించగల పరిజ్ఞానము భారతనాయకులకు లేదు. ప్రపంచములో అభివృద్ధిని పొందుతూవున్న దేశముల ప్రజలకుగల స్వాతంత్ర్యమున్ను, వారితో సమానస్థానమున్ను, సోదరభావమున్ను ఇండియాకు కూడా లభించుటకు కలుగగల అవకాశము కంటే కూడా తమ రాజకీయయుక్తియె ముఖ్యమైనదని భారతనాయకులు భావిస్తున్నారు"

అన్న అభిప్రాయము కూడా ప్రపంచములో అన్ని దేశాలవారికి కలుగుతుంది. దీనివల్ల ఇండియా స్వాతంత్ర్యోద్యమమునకు ప్రబలతమమైన విరోధము కలుగుతుంది.

మదరాసు విశ్వవిద్యాలయము వైసుఛాన్సలరు ఎన్నిక

మదరాసు, జూలయి 21:—

మదరాసు విశ్వవిద్యాలయము సిండికేటు సభ 22 వ తేదీన జరిగి నవుడు ఉపాధ్యక్షుని ఎన్నిక జరుగును.

రాకపోకలు

మదరాసు, జూలై 21:—

వి. వి. గిరిగారు నిన్న ఉదయము మదరాసు వచ్చిరి.

సి. హెచ్. హడ్సనుగారు నిన్న బొంబాయి నుండి వచ్చిరి.

యం. స్లేడుగారు ఐ. సి. యస్. సెంట్రలు రిజర్వు బోర్డు సభ్యులు నిన్న మదరాసు వచ్చిరి.

ఆంధ్రదేశ వార్తలు

రాజమహేంద్రవరము

జులయి 14:— శ్రీగిడుగు కోట సన్యాసయ్యగారు రాజమహేంద్రవరం ఆంధ్రపత్రిక ఏడంటు ధనాల కోట సూర్యనారాయణమూర్తిగారి జనకులు, 88 వ ఏట నిన్న ఉదయము చనిపోయిరని తెల్పుట కెంతయు విచారించుచున్నాము. (స్వ. వి.)

చోడవరం

జులయి 17:—వీరవల్లి తాలూకా కాంగ్రెసు కమిటీసమావేశం 15వ తేదిని చోడవరంలో శ్రీ భూపతిరాజు సత్యనారాయణరాజుగారి అధ్యక్షతక్రింద సమావేశమైనది. శ్రీ భూపతిరాజు సత్యనారాయణరాజుగారు అధ్యక్షులుగాను, శ్రీ ఆదారి అప్పలనాయుడుగారు కార్యదర్శిగాను ఎన్నుకొనబడిరి. (ఉ. వి.)

పిఠాపురం

జూలై 17:— మొన్నటిదినం జరిగిన పిఠాపురం కో-ఆపరేటివు క్రాప్‌లోను సొసైటి వార్షికసభలో శ్రీ వాడ్రేవు గోపాలకృష్ణరావుగారు అధ్యక్షులుగను శ్రీ తణికెళ్ల సత్యనారాయణమూర్తిగారు కార్యదర్శిగను శ్రీ ధర్మపూడి అయ్యన్నగారు సహాయకార్యదర్శిగను, జ్యోతుల కాకిస్వామి, తలిశెట్టి అప్పారావు, నడింపల్లి సత్యనారాయణరాజు, పిఠాట్ల సోమన్నగార్లు సభ్యులుగను ఎన్నుకొనబడిరి. (స్వ. వి.)

చేబ్రోలు

తాడేపల్లిగూడెం, జూలై 16:—లో గడ జరిగిన ఎన్నికలు రద్దుపర్చుటవలన మళ్లీ ఎన్నికలు జరుగగా యీ క్రింది సభ్యులు చేబ్రోలు గ్రామపంచాయతీ కోర్టునకు ఎన్నుకొనబడిరి.

మలిశెట్టి జియ్యన్న, పోణంలక్ష్మీపతి, పిట్టారామయ్య, అప్పసాని అచ్యుతరామయ్య, నల్లే మల్లయ్య, కంచెర్ల సత్యనారాయణమూర్తి, యెలిశెట్టి సీతయ్య, బొబ్బన వెంకయ్యగార్లు. (స్వ. వి.)

కైకరువుల

పత్తికొండ, జూలై 17:—

జూలై 11-12-13 తేదీలు పత్తికొండ తాలూకా కైకరువుల గ్రామమున శ్రీ వీరభద్రస్వామి దేవాలయమందు కారు మంచి బ్రహ్మశ్రీ యమ్ హనుమంతరావుగారి అధిపత్యమున శ్రీ జంద్యాలసుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే సహస్రావధానము మిగుల ప్రశంసనీయముగా జరుపబడెను. అవధానిగారు శతదిములు అత్యద్భుతకవితాధారచే సభ్యులను ఆనందపరచిరి. గ్రామవాసులు 116 రూపాయల నిచ్చి సత్కరించిరి. (ఉ. వి.)

కందుకూరు

జూలై 17:- 16 వ తేదీన శ్రీ గద్వాల స్థాన కవీశ్వరులు శ్రీ పోకూరు కాశీపత్యవధానులవారిచే అష్టావధానము జరుపబడినది. పౌరజనులు 116-0-0 లున్నూ, శ్రీ కాకుమాను వీరబ్రహ్మయ్యశ్రేష్ఠి (పంచాయతీ బోర్డు అధ్యక్షులు) గారు ఒక బంగారు పతకమును, శ్రీ పాలెపు లింగేశ్వరమ్మగారు మరొక బంగారుపతకమును బహూకరించి కవిగారిని సన్మానించిరి. వేదాంతశిరోమణి విద్వాన్ బ్రహ్మశ్రీ నందుల పురుషోత్తమ శాస్త్రిగారు సభ కధ్యక్షత వహించిరి. (ఉ. వి.)

గునపర్రు

గునపర్రు, జూలై 18:—

వర్షాటంకముచే సస్యములకు గలుగు నష్ట నివారణార్థమై ఇచ్చటికి 2 మైళ్లదూరమున్న పడమర విప్పర్రు గ్రామములో వారములోజులనుండి సంస్కృత భారతము-విరాటపర్వము పురాణ కాలక్షేపము బ్రహ్మశ్రీ దేవులపల్లి కామేశ్వరశాస్త్రిగారిచే జరుపబడెను. సహస్రఘటాభిషేకమును జరుపబడెను. నిన్న నొకరు కిక్కిర్కనూ, నేడొక దుక్కిర్వర్షము కురిసినది. కర్షకులు సంతోషముతో వ్యవసాయముల సాగించుచున్నారు. (ఉ. వి.)

నరసాపురం

జూలై 17:—

నూపరుసీదు చేయబడిన నరసాపురం పంచాయితీబోర్డు ఎన్నికలు 14 వ తేదీన జరిగినవి. 11 వార్డులకు ఈదిగువ పేర్కొనబడినవారు ప్రతినిధులుగ పోటీలేక ఎన్నుకొనబడిరి:— శ్రీ గూడా గురుమూర్తి, కె. వి రాఘవాచారి, కట్లమన్నాటి గోపాలరావు, గాదె మాణిక్యంసుప్త, ఎం. శ్రీనివాసాచారి, పెళ్కంటి రామమూర్తి, అప్పోట వీరరాఘవరావు, నూకల సోమసుందరం, తమ్మనీని రామమూర్తి, గోలేటి సత్యనారాయణ, రామవరపు వెంకట్రామయ్యగార్లు ఈ 11 మందికూడ న్యాయవాదులు. రిజర్వుస్థానములకు అహమ్మదు మస్తాను షెరీపు, సుధర మూలాస్వామిగార్లు పోటీలేక ఎన్నుకొనబడిరి. (స్వ. వి.)

పుత్తూరు

జూలై 16:—ఈ గ్రామపు ఆర్యవైశ్య యువజన సంఘ ప్రారంభోత్సవము 14 వ తేదిన శ్రీ రాష్ట్రీయ ఆర్యవైశ్య యువజన మహాసభాధ్యక్షులైన శ్రీయుత కొల్లా కాశీవిశ్వనాథం గుప్తగారి అధ్యక్షతను జరుపబడెను.

శ్రీ ఈ గ్రామమున నూతనముగా స్టోర్సు పరిమితిసంఘము ఒకటి, నెలకొల్పబడినది. యీ కో-ఆపరేటివుస్టోర్సును శ్రీ సి. ఆర్. జయరాం మొదలియారుగారు ప్రెసిడెంటు, 2. శ్రీ కె. ఆదినారాయణస్వామిగారు కార్యదర్శి, 3. శ్రీ కె. రాధాకృష్ణయ్యశెట్టిగారు, కె. సీతారామయ్యగారు, సి. వెంకట్రామయ్యగారు డైరక్టర్లుగను యెన్నుకోబడిరి. (స్వ. వి.)

కర్నూలు

జూలై 16:— ఒక గ్రామకరణమును చంపుటకై అతనిశత్రువు ఐదువందలరూపాయలిచ్చి ముద్దరిని యేర్పాటుచేసిన విషయము మొన్నటిదినం సెమన్న జడ్జియగు ఆర్. శ్రీరాము కృష్ణన్ ఐ. సి. యస్. గారు తెలిపి తీర్పులో తెలుపబడెను. ఒకటోసు ద్దాయి అసు రామసుబ్బారెడ్డి ఐ. పి. సి. 302 సెక్షనుక్రింద నిందార్హునిగను, రెండవ ముద్దాయి అసు యమరెడ్డియూడవముద్దాయి అసు ఫకీరసాహెబు ఐ. పి. సి. 302 మరియు 34 సెక్షను కలిపి వాటిక్రింద నిందార్హులుగను భావించి మొదటిముద్దాయికి ఉరిశిక్షను, మరి యిద్దరికి ద్వీపాంతరశిక్షలను విధించిరి (స్వ. వి)

మదనపల్లి

జూలై 16:—మదనపల్లి జిల్లా సలాంజీ యొక్క 51వ వార్షికోత్సవము శ్రీ. ఆర్. శేషగిరిరావుగారి అధ్యక్షతను జరిగెను శ్రీమతి జయలక్ష్మీకుమార్ గారిని అధ్యక్షురాలిగను, శ్రీమతి కమలాబాయ్ త్రిలోకర్ గారిని కార్యదర్శినిగను ఎన్నుకొనిరి.

థియసాఫికల్ కళాశాల హైస్కూలు ఉపాధ్యాయసంఘమువారు శ్రీ సి. యస్ త్రిలోకికర్ గారి అధ్యక్షతను సమావేశమై ఈ క్రిందివారిని కార్యనిర్వాహకవర్గమునకు ఎన్నుకొనిరి.

సి. యస్. త్రిలోకికర్ అధ్యక్షుడ; బి. ఆర్. కుమార్ ఉపాధ్యక్షుడు, కల్యాణసుందరం, ఎ. వెంకటరామయ్యగార్లు సంయుక్త కార్యదర్శులు. (స్వ వి.)

మార్కాపురం

జూలై 16:—గత శుక్రవారము కర్నూలు అరబిక్ కళాశాల ప్రిన్సిపాల్ మౌలానా మౌల్వి హాజీ మహమ్మద్ ఉమ్మర్ సాహెబు బహదూర్ గారు ఈపట్టణ పెద్ద జామా మసీదు కట్టడముల ప్రారంభోత్సవమును జరిపి. ఈసందర్భమున చుట్టుపట్ల నున్న అన్నిగ్రామములనుండి ముఖ్యముగా నంద్యం, దొనకొండ పట్టణములనుండి ముస్లిం ప్రముఖులు హాజరైరి. ప్రారంభోత్సవానంతరము స్థానికపుర ప్రముఖులు సంఘోపాధ్యక్షులు జనాబు పి. ఎం మహబూబ్ బేగ్ సాహెబుగారు, మౌల్వీ సయ్యదు అబ్దుల్ రహీంసాహెబు, మౌల్వీ సయ్యదు మూసా మియా సాహెబుగార్లు మసీదు ప్రాముఖ్యమును, వివిధరకముల ప్రార్థనలను గురించి ఉపన్యాసములు చేసిరి. (స్వ వి.)

చిత్తూరు మున్సిపల్ సంఘ సమావేశము

చిత్తూరు, జూలై 15:—

నిన్నటి సాయంకాలము మునిసిపల్ చైర్మన్, రావుసాహెబు శ్రీ బి సురప్పనాయుడుగారి యాజమాన్యముక్రింద చిత్తూరు మునిసిపలుసంఘము సమావేశమైనది.

1941 - 42 పరిపాలనానివేదికను గూర్చి చర్చ జరిగినది. రిపోర్టును ఓటుకుబెట్టగా నిరుపురు ప్రతికూలముగా ఓటుచేసిరి. రిపోర్టు అంగీకరించబడినది.

సబ్‌కోర్టులోని నష్టపు దావా

ఆంధ్రా ఇన్సూరెన్సు ఆర్గనైజరగు శ్రీ నరసింహమూర్తిగారు మునిసిపాలిటీ మీద రు. 3,500 కు నష్టపరిహారార్థమై చిత్తూరు సబ్‌కోర్టులో తెచ్చిన దావానుగూర్చి ప్రతిఘటించవలెనని కౌన్సిల్లో తేబడిన తీర్మానము విషయమై సభ్యులెల్ల ఏకాభిప్రాయములో ఈ దావా యేర్పడుట కెవరు బాధ్యులో వారే యానష్టమును భరించవలెను గాని, మునిసిపల్ సంఘమువారే యన్ని భరింపవలరు, బాధ్యులున్నగారనియు నట్లాకవేళ డిఫెండు చేయవలెననిన దావాలో మునిసిపల్ సంఘమున కెట్టి బాధ్యతయున్నవో లేదనుటకే చేయవలెనని మాట్లాడిరి. అటు మీద నీవిషయము ఛైర్మన్‌గారి సలహాకే నీమాసము 22 వ తేదీ సభకు త్రోసిపెట్టబడినది. (స్వ వి.)

కృష్ణామండల విద్యానిధి

బెజవాడ, జూలై 18.—

పై విద్యానిధి కార్యవర్గమువారు కడచిన వారం సమావేశమై 52 మంది విద్యార్థులకు మొత్తం రూ 1050 రూపాయలు విద్యార్థి చేతనముల నొసగ తీర్మానించిరి. (ఉ.వి.)

మా హైదరాబాదు లేఖ

డిటెన్యూకు ఏకాంతవాస శిక్ష

—(*)—

మెడికల్ కౌన్సిలు ప్రతినిధులతనిఖీ

(స్వకీయవిలేఖరి)

హైదరాబాదు, జూలై 16:— వరంగల్లు జైలులో డిటెన్యూగా నుంచబడిన శ్రీ గోవిందదాసుగారు ప్రస్తుతం ఒంటరిగానే యుంచబడినట్లున, డి. హెచ్ వేశాయిగారి మరణానంతరం వారితో కలసి ఉండిన శ్రీ హబీబుద్దీనుగారిని వైద్యపరీక్షకొరకు హైదరాబాదు మార్చివారనియు స్వామి రామానందతీర్థగారు ఒక ప్రకటనలో తెలుపుచున్నారు.

ఇండియన్ మెడికలు కౌన్సిలు

ఉస్మానియా వైద్యకళాశాల విద్యావిధానం మున్నగువాటిని తెలుసుకొని జనరలు మెడికలు కౌన్సిలుకు రిపోర్టుపంపుటకై ఇండియన్ మెడికలు కౌన్సిలుకు చెందిన డాక్టరు బి. సి. రాయి, డాక్టరు లక్ష్మణస్వామి మొదలియారు మున్నగువారలు యీ నెల 28 వ తారీఖున ఇక్కడకు రాబోవుచున్నారని తెలిసినది.

జనన మరణలెక్కలు

జనన మరణముల విషయం ఆయా వార్డులో నివసించుప్రజలు ఆయావార్డులలో గల రిజిస్ట్రారుగారికి తక్షణం తెలుపవలసిందని, అట్లుచేయనిచో జరిమానా విధింపబడునియు, ప్రజలను హెచ్చరించుచు ప్రభుత్వ ప్రకటనశాఖవారొక ప్రకటన గావించిరి.

వుయ్యూరు మిల్లుకు చెరుకుసప్లయి

రైతులకు సౌకర్యములవిషయమై విచారణ

వుయ్యూరు, జూలై 18:— మద్రాసురాష్ట్రీయబ్యాంకు డైరెక్టర్లును, బెజవాడ డిప్యూటీరిజిస్ట్రారును, జాయంటు రిజిస్ట్రారును వుయ్యూరువచ్చి పంచదార చెరకు పండించు గ్రామాదులకు వెళ్లి రైతుల మావేశపర్చి చెరకుపైరు వృద్ధిచేయుటకుగల ఆటంకములు మిల్లు పాలకవర్గమువారు చేయవలసిన సహాయము ప్రభుత్వమువారు చేయవలసిన సహాయము మున్నగు అంశములగూర్చి ప్రశ్నలువేసి సమాధానములు పొంది రిపోర్టు వ్రాయుచున్నారు. పంచదార మిల్లులో తెల్కహాలం మొదలగు వస్తువులు చేయు లైసెన్సు అవసరమా యనిగూడ యోచించినట్లు తెలియుచున్నది. మిల్లు సొసైటీ డైరెక్టర్ల మీటింగుగూడ జరిగినది. (స్వ. వి.)

బెజవాడ మునిసిపలు సంఘం

జూలై 16:—బెజవాడ మునిసిపల్ కౌన్సిలువారు వైస్ చైర్మన్ సి. రాజగోపాలాచారిగారి అధ్యక్షతను సమావేశమై బెజవాడ మునిసిపల్ సివిల్ ఇంజనీయరు శ్రీ కె. వి. సుబ్బరావుశ్రేష్ఠిగారు ట్రాన్సుఫరు అయిన సందర్భమున వారు బెజవాడ నగరమునకు చేసిన సేవను వుంచిన స్కీములను గురించి వారి సభినందించుచూ తీర్మానము చేసిరి.

23 వ వార్డు కౌన్సిలరు శ్రీ దోర్బల శేషాద్రిశాస్త్రిగారు మూడుమాసములు మీటింగులకి రానందున పోయినవారి సభ్యత్వమును పునరుద్ధరించిరి.

ఆంధ్రజాతీయ కళాశాలకు యిచ్చుచున్న విద్యార్థి స్టైపెండులు ఈ సంవత్సరంకూడా యిచ్చుటకు అనుమతికోరిరి. గవర్నరుపేట మునిసిపల్ బ్రాంచి స్కూలునందు అయిదవఫారం పెట్టుటకు నిరాకరించిన గవర్నమెంటు ఆర్డరు పునః విమర్శించకోరిరి.

ఎన్నికలు

బెజవాడ మునిసిపాల్టి 15 వ వార్డునందు ఖాళీ అయిన స్థానమునకు శ్రీ కాతా సుబ్బారావు పంతులుగారు. అమ్మనబ్రోలు ప్రసాదరావుగారు, బి. యల్. నరసింహంగారు, పన్నిధానం కృష్ణమూర్తిగారలు నామినేషనులు దాఖలుచేసిరి. (స్వ. వి.)

కొత్తకోటలో హరిజన పెండ్లి మెరవణి

ఉరవకొండ, జూలై 15:—

ఉరవకొండకు సమీపమున క్రొత్తకోట అను పల్లెలో 4 మాసములక్రింద టపెండ్లి మెరవణి చేయకూడదని గ్రామం శాపురెడ్లు కక్షిదారులను ఆటంకపరచిన సంగతి యిదివరకే ప్రచురించియుంటిమి. ఈ విషయం అ. భా. హరిజనసేవాసంఘమువారు అధికారులకు తెలిపిరి. జిల్లా కలెక్టరుగారు మొదటినుండి జరిగిన సంగతి అంతయు విచారించి ఇక ముందు పెండ్లి మెరవణిచేయుటకు హరిజనులు శ్రీ డిప్యూటీ కలెక్టరుగారికి వుత్తరువు కోసరం వ్రాసుకొన వలయునియును, వారు తప్పకుండ యీ విషయంలో అనుకూలము చేయుదు రని వుత్తరువు పంపినారు. (ఉ. వి.)

కర్నూలు జిల్లాలో కలరా

ఏడు తాలూకాలలో వ్యాపించి యున్నది

వ్యాధి సోకినవారిసంఖ్యవివరాలు

(స్వకీయవిలేఖరి)

కర్నూలు, జూలై 18:— గత డిశంబరునెలలో యీ జిల్లాలో ప్రారంభమైన కలరా ఏలూటి క్షీణదశను చూపించక తీవ్రముగా రెండు తాలూకాలు తప్ప మిగత ఏడుతాలూకాలలో వ్యాపించియున్నది. దీని నిరోధనకై ఏర్పాటు చేయబడిన పెద్దసిబ్బందిచాలక ఆరోగ్యశాఖవారు యింకొక జిల్లాహెల్తు ఆఫీసరును నియమించియున్నారు.

కర్నూలు పట్టణములో జూలై 15 కు అంతమొందిన వారములో 26 మందికి వ్యాధి సోకి 7 గురు చనిపోయిరి. వ్యాధి ప్రారంభమైన నాటినుండి (అనగా జూను 30 నుండి) 41 మందికి సోకి 11 గురు చనిపోయిరి.

తాలూకా గ్రామాలలో కలరా

కర్నూలు తాలూకాలో 23 గ్రామములలో వ్యాధి తీవ్రముగానున్నది. జూలై 15 తో అంతమొందిన వారములో 279 మందికి వ్యాధిసోకి 145 గురు చనిపోయిరి. వ్యాధి ప్రారంభమైనప్పటినుండి 587 మందికి వ్యాధిసోకి 296 మంది చనిపోయియున్నారు. ఒక ఉల్పాలా గ్రామములో మాత్రము జూను 22 నుండి జూలై 15 వరకు 100 మందికి వ్యాధిసోకి 46 గురు చనిపోయిరి. వ్యాధిసోకగనే గ్రామోద్యోగులు సకాలమునకు తెలుపకయున్నందున తగు యేర్పాటు చేయలేకపోయినట్లు తెలుపబడుచున్నది ఈనెల 5 తేదివరకు ఆరోగ్యశాఖవారికి గ్రామపరిస్థితులు తెలియనందున వారేమియు చేయలేకపోయిరని జిల్లా ఆరోగ్యశాఖాధికారి తెలుపుచున్నారు. కులాసాపురమను మరియొక గ్రామములో 23 గురికి వ్యాధి సోకగా అందరు చనిపోయిరి.

పత్తికొండ తాలూకా

పత్తికొండ తాలూకాలో పత్తికొండ, దేవనకొండ, సుంకనూరు, మద్దికెర గ్రామములలో వ్యాధియున్నది. జూలై 16 కు అంతమొందిన వారములో యీ గ్రామములలో 111 మందికి వ్యాధిసోకి 87 గురు చనిపోయియున్నారు. ఒక మద్దికెర గ్రామములో మాత్రము జూలై 10 మొదలు 15 లోపల 82 కి వ్యాధిసోకి 25 గురు చనిపోయిరి.

కారణాలు

ఈ ఎక్కువచావులకు కారణము నీటి సదుపాయములు లేనందువల్లను, ప్రభుత్వ అధికారులు కూడ ఇండియా ప్రభుత్వగ్రాంటునుండి చేదుడుబావులు గ్రామములో త్రవ్వించకపోయినందున కలిగినదని జిల్లా ఆరోగ్యశాఖాధికారి తెలుపుచున్నారు. కలరా నివారణ ఔషధము ప్రతియొక బిందనీటికుండకు వేయుటకు ఆరోగ్యశాఖవారు పూనుకొన్నను మతపిచ్చివల్ల కొందరు దీనికి వ్యతిరేకత చూపించుచున్నారట.

నందికొట్కూరు తాలూకా

ఈ నెల మొదటివారములో నందికొట్కూరు తాలూకాలో ప్రారంభమైన కలరా 16 గ్రామములలో వ్యాపించినందున 147 గురికి వ్యాధిసోకి 68 గురు చనిపోయిరి. జూలై 11 కు అంతమొందిన వారములో 94 గురికి వ్యాధి సోకి 45 గురు చనిపోయియున్నారు. ఒక చేల్పనూరు గ్రామములో మాత్రము 66 గురికి వ్యాధిసోకి 34 గురు చనిపోయిరి.

డోనుతాలూకా

డోనుతాలూకా ప్యాపలిగ్రామములో మాత్రము వ్యాధి తీవ్రముగా నున్నట్లు వార్తలు వచ్చుచున్నవి. అధికారులు తెలిపిన సంఖ్యలప్రకారము జూలై 11 కు అంతమొందినవారములో 17 గురికి వ్యాధి సోకి 7 గురు యీగ్రామములో చనిపోయిరి.

కోయిలకుంట్ల తాలూకా

కోయిలకుంట్లతాలూకాలో ఏడు గ్రామములలో వ్యాధి ఉన్నది. జూలై 11 కు అంతమొందినవారములో 31 గురికి వ్యాధి సోకి 14 గురు చనిపోయియున్నారు.

శిరువెల్ల తాలూకా

శిరువెల్ల తాలూకాలో జూను 30 వారంలో ప్రారంభమైన కలరా ప్రస్తుతం ఆరు గ్రామములలో ఉన్నది. మొత్తము యీ తాలూకాలో 114 గురికి వ్యాధి సోకి 58 మంది చనిపోయిరి. జూలై 11 కు అంతమొందిన వారములో 54 గురికి వ్యాధి సోకి 25 గురు చనిపోయిరి.

నంద్యాలతాలూకా

నంద్యాల తాలూకాలో జూను మూడవ వారములో ప్రారంభమైన వ్యాధి 18 గ్రామములకు వ్యాపించినందున 245 గురికి సోకి 99 మంది చనిపోయియున్నారు. జూలై 11 వ అంతమొందినవారములో 96 గురికి వ్యాధి సోకి 48 గురు చనిపోయియున్నారు.

కర్నూలు పట్టణములో కర్నూలుతాలూకా నంద్యాల పట్టణములో నంద్యాల తాలూకా; పత్తికొండ తాలూకా ప్రజారోగ్యచట్టము 75 సెక్షనుప్రకారము కలరా సోకిన ప్రదేశములుగా అధికారులు ప్రకటించియున్నారు నందికొట్కూరు తాలూకానుకూడ కలరా సోకిన ప్రదేశముగా ప్రకటించవలసిన దని జిల్లా ఆరోగ్యశాఖాధికారి జిల్లా కలెక్టరుగారిని కోరియున్నారు. ఆత్మకూరు, కోడుమూరు, పాలకొల్లు, బెలగల్లు, గ్రామములలో ప్రతివారం జరుగు సంకలనుకూడ ఆపుచేయవలసిన దని వారు కలెక్టరుగారికి వ్రాసియున్నారు.

అజీర్ణమైతే భయపడకుడు

ప్రజలు అనుభవించు బాధలకు పదిలో తొమ్మిదవవంతు అజీర్ణమే కారణము మీరు సాధారణముగా భుజించు ఆహారములో మీకు ఆరోగ్యము, సత్తువనిచ్చుపదార్థములు యుండవలెను. ఆయాహారము మీకు కడుపులో మంట గలగజేసి, నాయువుచే కడుపు ఉబ్బిన మీరెట్లు ఆరోగ్యవంతులుగా నుందురు? లాక్టోపెప్టిన్ సేవించిన అతిత్వరలో ఈ బాధలనుండి ముక్తులగుదురు.

LACTOPEPTINE

లాక్టోపెప్టిన్ ఆహారం సహజరీతిలో జీర్ణమగునట్లు చేయును

లాక్టోపెప్టిన్‌లోని రహస్యమిది సుదీ. సహజరీతిలో ఆహారము జీర్ణమగును. సహజముగా జీర్ణమగుటకు పీపదార్థములు అవసరమో అవదార్థములున్నియు ఇందులో నున్నవి. మీ భోజనానంతరము దీనిని సేవించి పరీక్షించుడు. ఎట్టిబాధగాని, కష్టముగాని లేకుండ ఉల్లాసముగా నుందురు. మీకు చూసిన గుణమునకు మీరే ఆశ్చర్యపడుదురు. లాక్టోపెప్టిన్ సూచనపత్రములుగా లభించును. బిళ్లలు, పొడి, ద్రవము.

అందరు కెమిస్టులవద్ద, అన్ని బ్రాంచీలలో అమ్మబడును.

దీనిని మీరు తప్పక చదువవలెను! ముఖ్య హెచ్చరిక!!

లక్షలకొలది జనులకు ఉపయోగపడుచున్నది

పాఠకులారా! నేను క్షిటివ్ డాక్టరునుగాను, ఆంగ్లేయ వైద్యుడునుగాను, ఆయిలే నా దుర్నడతల ఫలమును పొందవలసివచ్చెను. చెడునడతలచే రాత్రులయందు యింద్రియస్కలనమై తుదకు పుంస్త్వముకూడ పోగొట్టుకొనస్థితికి వచ్చితిని.

అదృష్టవశాత్తుగ పెషావరులో ఒక మహాత్ముని దర్శించుభాగ్యము నాకు గలిగినది. నా మీద అగాధకరుణ గలిగినది. నేను అతనికి నా దేహస్థితిని పూర్తిగా, వివరముగా తెలిపితిని. ఆ మహాత్ముడు నాయందు కనికరించి, సేవించుటకు ఒక మందును, పైపూతకు ఒక మందును తయారుచేయు పద్ధతిని చెప్పిరి. నేను, అట్లే మూలికలను తెచ్చి, అతని యెదుటనే పై రెండు మందులను తయారుచేసి, ఉపయోగించుటకు మొదలు పెట్టితిని.

పాఠకులారా! దేవుడు సాక్షిగ చెప్పుతాను. 7 వ దినమే నాయందు క్రొత్త యౌవనము గలిగింది. కొన్ని మోతాదులను సేవించిన వెంటనే యింద్రియ స్కలనము నిలిచెను. అయినను మహాత్ముడు చెప్పిన విధముగ 21 దినములు మందు సేవించితిని. దినమునకు 4 శేరులపాలు జీర్ణము చేసుకొనుశక్తి గలిగెను. కండ్లలో ప్రకాశమును ముఖమునందు వర్చస్సు గలిగెను. బలము, వీర్యశక్తి పొందినాను. ఈ మందును యింకను అనేకులకు యిచ్చి పరీక్షించుటచే దేహమునందు యౌవ్వనము కలిగించుటకు యిది ఒక దివ్యౌషధమని ఋజువయ్యెను.

యౌవ్వనమిచ్చు మాత్రలు 21 దినములకు రు. 3/- పైపూతకు ఉపయోగించు తైలము రు. 3/8/-

వీటియందు హానికలుగజేయు మందులు చేర్చలేదు. ముసలివారు ఉపయోగింపతగినది. విదేశ ఆర్డరులతో అడ్వాన్సు పంపవలయును.

ఇది సకలవిధములైన మర్మవ్యాధులకు నిశ్చయ నివారిణి.

గ్యారంటీ:—ఈ మందుచే మీకు గుణము గలుగనిచో మందు ధరను మీకు వాపసు చేసెదను. వేలకొలది డాక్టరులు దీనిని శిఫారసు చేసెదరు.

ముఖ్య గమనింపు:-నరముల బలహీనత, నపుంసకత్వము, మొదలగు వ్యాధులకే ఉపయోగింపదగినది. మేహవ్యాధులకు ఉపయోగింపనచ్చును. మంచి రక్తమును అభివృద్ధిపరచును.

మెకన్సిక్ మేనేజరు, మద్రాసు. "నేను యీ కంపెనీ వైద్యశాలకు వెళ్లి వీరికి లభించిన వేలకొలది యోగ్యతాపత్రములను చూచితిని" హకీమ్ ఎం, ఏ. రజక్, కరాచి. "అనేక వ్యాధిగ్రస్థులు ఈ మందును ఉపయోగించుటచే గుణముగలిగినది." వైద్యపండిత, ఎ. డి. శర్మ ప్యాట్ షరిఫ్. "దీనికి సరియైన మందు లాకసూలో లేనేలేదు." "హకీమ్, ఏ ఎస్. కాన్ జహాంగిర్ బాద్." ఆశ్చర్యము గలిగించు గుణము యీ మందులో యున్నది. కొనియాడుటకు వీలులేదు. డి. శంకరరావు హైదరాబాదు. కె. ఎల్. గుప్త, కరాచి. "ఈ మందును ఉపయోగించుటచే, శరీరమునకు, బలము, ఆరోగ్యము గలిగినది." కూకసు అధికమాయెను." యూసప్ కమల్ కలకత్తా. "బాలెంత బలహీనతవల్ల యేర్పడురోగములకు యిది అపూర్వమైన మందు." డాక్టర్ వి. యన్. చాయరావు మదరాసు. "నరములు బలహీనతవల్ల నానద్దకు వచ్చినవారికి రెజువనేమన్ మాత్రలను యిచ్చితిని. దీనిచే గుణము గలిగెను. రోగపీడితులు పూర్తిగ తృప్తిచెందిరని యిందుమూలముగా తెలియజేయుచున్నాను."

ఇంగ్లీషులో వ్రాసిన యుత్తరములను వెంటనే గమనించబడును

Darul - Shafa Golian (REGD.) (A. P. M.) Batala. Punjab.

'ఆస్ప్రో'

అత్యుత్తమ బాధానివారిణి
జ్వరనివారిణి

వెలలు 3 బిళ్ళలు 1 అణా
30 బిళ్ళలు 10 అణా

తడికి చెమ్మగిల్లని 'సీల్ టైట్' పద్ధతిలో ప్రతిబిళ్ళ భద్రపరుపబడినది.

బిళ్ళలు ఏండ్లతరబడి పొడిగా, తాజాగా వుంటవి.

పెద్దవారి మోతాదు:

2 బిళ్లలు మలేరియాను పోగొట్టును.
2 బిళ్లలు 5 నిమిషములలో తలనొప్పిని నివారించును.
2 బిళ్లలు 10 నిమిషములలో జ్వరాన్ని తగ్గించును.
2 బిళ్లలు పంటిబాధను పార్శ్వపునొప్పిని అపివేయును.
2 బిళ్లలు నరముల బాధలను వెంటనే నివారించును.
2 బిళ్లలు మీకు సుఖనిద్రను కలిగించును.
2 బిళ్లలు స్త్రీల బాధలను తొలగించును.
2 బిళ్లలు నీటిలోకలిపి పుక్కిలిస్తే గొంతు నొప్పులు మాయమగును.
2-3 బిళ్లలు వడిశమును, ఇన్ఫ్లూయెంజాను రూపుమాపును.
3-4 బిళ్లలు కీళ్లనొప్పులను, వాయునంబంధమైన నొప్పులను, నరముల ఉబ్బును నివారించును.

గొంతుసంబంధమైన రుగ్మతలకు 'ఆస్ప్రో'తో పుక్కిలించండి. 'ఆస్ప్రో' అంతటా అమ్మబడును.

పసిబిడ్డకూడా 'ఆస్ప్రో'ను నిర్భయంగా సేవించవచ్చు.

బిడ్డల మోతాదు:
1 బిళ్ళ: 6 ఏండ్లు పైబడినవారికి
½ బిళ్ళ: 3-6 ఏండ్లులోపువారికి

డిస్ట్రిబ్యూటర్స్: జె. యల్. మారిసన్, సన్ అండ్ జోన్స్ (ఇండియా) లిమిటెడ్.
పో. బా. 1370, మద్రాసు. (ఫోను 8126); బ్రాంచీలు.

B112-TG

పంటలవృద్ధి ప్రబోధవారం

రంగాగారి సూచన ప్రభుత్వంవారంగీకరించుట

మదరాసు, జూలై 20:—

రయితులు వ్యవసాయ పనివారిసంఘముల వ. ఇ. ఫెడరేషనువారు "పంటలవృద్ధి ప్రబోధవారం" జరుపుటకు ఎన్. జి. రంగాగారు గావించిన సూచనను ప్రభుత్వం వారంగీకరించిరి. ఈ ప్రచారమునందు కిసాను ఉద్యమం రాజకీయ ప్రచారము ఏమి జరుపరాదని మరలు విధించిరి. ఉపన్యాసాలు ప్రదర్శనాల విషయమునందు ప్రబోధకులు జిల్లా రెవిన్యూ వ్యవసాయం వైద్య ఆరోగ్య కార్మికశాఖ ఉద్యోగులందరు తోడ్పడవలసిందిగా ఉత్తరువులు చేసిరి. పోస్టరులు నాల్గుభాషలలో అచ్చువేయించుటకు రూ 750 ఖర్చు మంజూరు చేసిరి. ప్రతి జిల్లాలో ప్రబోధంకొరకు ఖర్చు రూ 100 మంజూరుచేసిరి.

చౌక ధరలకు ఆహారపదార్థాలు

ఒకకోటి రూపాయల ఋణం బొంబాయి కార్పొరేషనుకోరుట

బొంబాయి, జూలై 20:—

ప్రజలకు చౌకగా ఆహారపదార్థము సప్లయిచేయు స్కీమునకు వ్యవహార్యం చేసేనిమిత్తం ఒకకోటి రూపాయల ఋణం ప్రాపుచేసేందుకు ప్రభుత్వముయొక్క అనుమతి నిమిత్తం బొంబాయి మునిసిపల్ కార్పొరేషను యీవారం గావించిన ఒక తీర్మానం గావించెను.

ఆహార పదార్థముల వెలలు అమితంగా పెరిగిపోయినందువలన ప్రజలు వారికి వలయు పదార్థములను బడయుట చాలా కష్టముగా నున్నందునను బొంబాయి పౌరులకు సాధ్యమైనంత తక్కువ ధరలకు తోకగాను చిల్లరగాను ఆహారపదార్థములు సప్లయి చేయుటకు కమిషనరు సూచించిన పిపలు సంస్థను వెలకొల్పుట అవసరమని తీర్మానం సూచిస్తున్నది. బొంబాయి వాసులకు కావలసినంత ఆహారపదార్థములు ఇతర అవసరమగు సామగ్రి యీసంస్థ ఆయత్తపరచి సిద్ధంగా నుంచుకోవలెనని ఉద్దేశ్యమైయున్నది.

ఈ ఋణమును ప్రాపుచేసేందుకు ప్రభుత్వంయొక్క అనుమతికిగాను దరఖాస్తుపెట్టవలెనని మునిసిపల్ కమిషనర్ కోరబడెను.

లారీ ప్రమాదము

మదరాసు, జూలై 21:—

నేరరాజమువలి (30) నిన్న మధ్యాహ్నం సైదాపేటు గేటువద్ద మిలిటరీలారీ క్రిందపడి జనరలు ఆస్పత్రిలో గాయాలతో చేర్చబడెను.

న్యాయస్థానవార్తలు

మద్రాసు హైకోర్టు

ఇన్‌కంటాక్సు అప్పీలు కొట్టివేత

ప్రధానన్యాయమూర్తి, న్యా॥ లక్ష్మణరావు

చెన్నపురి, జూలై 20:—

నెల్లూరు, గోదావరి మైనింగ్ కంపెనీ కాలుదాల్చిన పిటిషనర్లు ఇన్‌కంటాక్సు గూర్చి 1938 సం॥ 661 క్రింద గావించిన నిర్ణయమును సందర్భమున న్యాయమూర్తులు తీర్పునిచ్చిరి.

1939-40 సాలుకు కాలుక్రింద చెల్లించిన రూ 13,750 సొమ్మును మొత్తమును నుంచి సున్నలేకుండ తగ్గించవలసినదిగ కంపెనీవారు కోరగా అది కౌంటిల్ ఖర్చులోనిది చెప్పి ఇన్‌కంటాక్సు ఆఫీసరు ఆక్షేపించుట కొట్టివేసెను. అప్పెలెంటు అసిస్టెంటు ఇన్‌కంటాక్సు కమిషనరగూడా పైవుత్తర్వును ఖాయపరచగ పిటిషనర్లు సదరు అప్పీలును హైకోర్టుకు దాఖలు చేసుకొనిరి.

న్యాయమూర్తులు సదరు కోర్టువారు 1939 ఎ. టి. ఆర్. 652 ననుసరించి కేస్సు కాలుటకు ఖర్చు కింద వచ్చునను అప్పీలును కొట్టివేసిరి.

శ్రీ కె. వి. శేషఅయ్యంగార్ కమిషనరు తరఫునను, పి. ఆర్. శ్రీనివాసన్ అప్పెలెంటుతరఫునను వాదించిరి.

క్రొత్త అడ్వొకేట్లు

మదరాసు, జూలై 20:

సి. ఎ. కృష్ణస్వామిరాజా, ఎస్. గణేశన్, కె. పి. తంగముణి, కె. ఎస్. ఆర్. ఆంజనేయులు గారలు ప్రధానన్యాయమూర్తి, న్యా॥ లక్ష్మణరావుగార్ల యెదుట మద్రాసు హైకోర్టు అడ్వొకేట్లుగ నేడు చేర్చుకొనబడిరి.

రంగూన్ అడ్వొకేట్లు

రంగూన్ అడ్వొకేట్లు, కె. ఆర్. వెంటామశాస్త్రి, ఎం. ఎస్ ఆర్. భరద్వాజ్ గారలు బార్ కౌన్సిల్సు సూచ్యక్రింద మినహాయింపబడి మద్రాస్ హైకోర్టు అడ్వొకేట్లు నేడు పై బెంచివారియెదుటనే చేర్చుకొనబడిరి.

ప్లీడరు పార్టీకి వెట్టుబడి వెట్టకూడదు

న్యాయమూర్తులు. తీర్పు

(ప్రధానన్యాయమూర్తి, న్యా. లక్ష్మణరావు న్యా॥ కృష్ణస్వామయ్యంగార్)

తాము పాల్గొనియున్న కేసులో దేనిలోగాని పార్టీకి ప్లీడరుగాని, అడ్వొకేటుగాని, డబ్బు పెట్టుబడి పెట్టుట తగదని నియమించుట క్షేమకరమని తిరుచునాపల్లి ప్లీడరువృత్తిలో నున్నవత చూపెనని లీగల్ ప్రాక్టిషనర్ల సూచ్యక్రింద వచ్చిన ఒక కేసులో న్యాయమూర్తులు చెప్పిరి.

లిటిగేషనుకు క్లయింటుకు న్యాయవాది పెట్టుబడి పెట్టుట అసందర్భము గాదా అని ప్రశ్న వచ్చినదని న్యాయమూర్తులనుచూ దానిపై ఇటుల తెలిపిరి:-

"ఈదేశములో ఇంగ్లండులోవలెనే ప్లీడరు అడ్వొకేటువలెనే సాలిసిటరు (పలహాదారు) బారిస్టరు (వాదించేవాడు) వకీలు రెండేసి మాచుచున్నాడు. సాలిసిటరు డబ్బు పెట్టుబడి పెట్టుటలో ఆక్షేపణలేదుగాని బారిస్టరు అట్లు చేయదగదు. డబ్బుపెట్టుబడిపెట్టి అవతల కోర్టుకు పోయి వాదించుట న్యాయవాదికి తగదు. ఈ కేసులో ప్లీడరుకు దురుద్దేశ్యము లేదనుచు ప్లీడరును వదలివేసిరి

గుంటూరు, జూలై 20:—

అనకాపెమికు కౌన్సిలునుండి ఆంధ్ర పెనేటుకు ఒక సభ్యుని యెన్నుకొనుటకై జరిగే యెన్నికలో యీ క్రిందివారు అభ్యర్థులుగా నామినేషనుచేయబడిరి. (1) శ్రీ టి. యాచాకోగారు చీఫ్ లెక్చరరు, పి. ఆర్. కాలేజి కాకినాడ, (2) శ్రీ సి. వెంకటరావుగారు జి. వి. డి. కాలేజి గుంటూరు.

ఏషియాను అష్యూరెన్సు కంపెనీ లిమిటెడు

1941 డిశంబరు 31 వ తేదీతో అంతమైన సంవత్సరములో ఏషియా అష్యూరెన్సు కంపెనీ వ్యాపారాభివృద్ధిని గురించి డైరెక్టరులు తమ 31 వ వార్షిక నివేదిక ప్రచురించినారు. న్మారు, ఈ పాలసీలు లోగ్రాత వ్యాప్తిపొందగం వల్ల ప్రీమియము ఆదాయము రూ 2095146-3-9 నుండి రూ. 2254265-7-0 వరకు పెరిగెను. వడ్డీ డివిడెండ్లు మున్నగు ఆదాయములు రూ 387173-13-8 నుండి రూ 496506-11-1 వరకు హెచ్చెను. సుమారు 4½ కోట్ల వ్యాపారం కంపెనీ ప్రస్తుతం పాలిస్తున్నది. కంపెనీ వ్యయము 28.81 నుండి 25.42% కు తగ్గెను. ఈ పాలసీలలో రూ 692784-3-7 మొత్తమునకు 101 క్లెయిములు అందెను. ఈ ఇంప్యూరెన్సు ప్రారంభమున జీవిత బీమా నిధి నిల్వ రూ 859845-8-1 అయి యుండి పెంపుల రాంపుమున రూ 968955-4-2 వరకు పెరిగెను.

రష్యా యుద్ధము

(2-వ పేజి తరువాయి)

కాలినిన్ రంగము

మాస్కో, జూలై 21:—

సోమవారమురాత్రి మాస్కో రేడియో యిట్లు వెల్పెను:—

మాస్కో పశ్చిమమునకు కాలినిన్ రంగమునందలి కొన్ని ప్రదేశములలో సోవియటు రక్షణశ్రేణులు భేదింపవలెనని జర్మను ప్రయత్నించుచున్నారు. కాని ఈ దాడులను మనసైనికులు మరలించుచున్నారు.

సోవియటు దళమునకు అపాయము తప్పినది

మాస్కో పశ్చిమమున, రెజెవ్ ప్రాంతములో జర్మనులు వెనుకతట్టుగా నొక సోవియటుదళము పోరుచుండెను. ఈ దళమును చుట్టివేసితి మని జర్మను లిటీవల చెప్పిరి కాని ఈ దళమిప్పుడు సురక్షితమగు ప్రదేశము చేరినది. ఈ దళములో 5 వేలమంది కనబడుటలేదు. కాని, ఈ దళమును జర్మనులు వేరు పనిప్పుడు దళములోని వారు చాలమంది అడవులలోనికి పారిపోయి చాటుమాటయుద్ధసైనికులలో చేరిరి.

వాయువ్యరంగము

మాస్కో, జూలై 21:—

వాయవ్యరంగములో రష్యావారు ఒక ముఖ్యమిట్టను, ప్రతిఘటనకై నిర్మింపబడిన 20 యింధనపుట్టుకొనిరని సోవియటుఅధికారులు ప్రకటించిరి.

కాకసస్ వైపు జర్మనుల పురోగమనము

సోవియటుసైనికుల యుద్ధసంసిద్ధత

లండన్, జూలై 21:—

స్టాక్‌హోమునుండివచ్చిన వార్తల నాధారము చేసికొని నేడు (సోమవారము) బిబిసి రేడియో ఈక్రింది విధముగా చెప్పెను:—

కాకసస్, నాల్గాప్రాంతములనుండి క్రొత్త సోవియటుసైనికులువచ్చి యుద్ధమునకు సిద్ధముగా నున్నారు. కాకసస్‌వైపు జర్మనులు పురోగమనము నాపుటకు సమయమెప్పుడు అనుకూలముగా నుండదో అప్పుడు వారు మార్షల్ టిమోషెంకో సేనలలో చేరుదురు. జనరల్ లబాఖ్ గారు ఈ సైన్యములకు అధిపతిగా నున్నారని తెలియుచున్నది.

జర్మను విమానాశ్రయమువైదాడి

మాస్కో, జూలై 20:—

సోవియటు ఉత్తర నాకాదళము తాలూకు విమానములు జర్మనుల వెనుకతట్టునున్న ఒక పెద్దవిమానాశ్రయముపై దాడిచేసి, 30 విమానములను నాశనముచేసెను. వీనిలో 2 విమానయుద్ధములలో నేలగూలెను.

జర్మనులు విషవాయువు నుపయోగింపరు

బర్లిను, జూలై 21:—

'జర్మను సైనికులు యిదివరలో విషవాయువు నుపయోగించి యుండలేదు. ఇకముందు ఉపయోగింపరు' అని సోమవారము రాత్రి జర్మను న్యూస్ ఏజన్సీ ప్రకటించెను.

లోహపుమార్కెటు

మదరాసు, జూలై 21:—

శంకుపలాసు రేకులు:—డోరియా రేకులు 24 గేజి హండ్రెడు వెయిటు కట్ట 42-0-0
26 ,, ,, బండిలు 60-0-0
పాలారేకులు:— 26 గేజి హండ్రెడ్ వెయిటు 24 గేజి రూ 48-0-0
,, 26 గేజి రూ 55-0-0
మెటల్ షీట్సుగుండ్రనివి యం. యస్. చదరమైనవి (హండ్రెడ్ వెయిట్)
పలం. యస్. సుంద్రనివి 3/16 70-0-0
1/4 56-0-0 5/16 50-0-0
3/8 నుం 1 40-0-0 1/2" నుం 1" 38-0-0
కడ్డీలు నిట్టనిలువైనవి హండ్రెడ్వెయిటుకు 35-0-0 రూ ఎయిలనుండి 40-0-0 రూపాయల వరకు.
స్క్వేడుకడ్డీలు ½" నుం ½" × 1" నుం 3" 70-0-0
ఆర్సిలర్ కడ్డీలు 1½" నుండి 2 40-0-0
(ఉక్కు-రేకులు బొరందపాల)
(ధరలు మంజీరా ప్రకారం)
4" × 2" × 2 రేకులు రూ. 1-కి 40-0-0
,, ,, ,, 45-0-0
యం. యస్. రేకులు (హండ్రెడ్ వెయిటు 3/16" నుం ½" 50-0-0
యం. యస్. పీపాపట్టు 1/16" × 1" నుం 2" 50-0-0
,, ½" × 1" నుం 1¾" 45-0-0
బుర్జుతీగె 75 పౌనుల చుట్ట 1-కి 35-0-0

ఈజిప్టు యుద్ధము

(1-వ పేజి తరువాయి)

బ్రిటిషు యుద్ధనౌకలు సముద్రమార్గముగా వచ్చి ముట్టడించి శిరంగిసంద్రం ప్రయాణించెను. కోస్తానుండి శత్రువుపేల్చిన శిరంసంద్రం బ్రిటిషు యుద్ధనౌకలను తాకలేదు.

సుగ్యధరాసము ద్రంలోగల చిన్న బ్రిటిషు యుద్ధనౌకలు, సప్లయిలు ఈ పట్టులోని జర్మనులకు చేరకుండ మధ్యనే సప్లయి నౌకలను ముంచివేయుచున్నవి. అటుకొయింస వచ్చిన ఒక జర్మను జలాంతర్గామిని ఇవి తరిమివేసెను. చలుసురు లేకపోవుటచేతనే ఈ జలాంతర్గామి తప్పించుకొని పారిపోగలిగెను

పైచెంపు కార్యకులను నిర్వహించిన బ్రిటిషు యుద్ధనౌకలలో ఒక్కదానికైనను ఎట్టి నష్టమును కలుగలేదు.

బ్రిటిషు అమెరికను విమానదాడులు

బ్రిటిషు అమెరికను విమానములు ఆగ్నేయ బూకుపైన ఆదివారము పట్టపగలు దాడి జరిపినపుడు రేవు ప్రదేశములో 3 చోట్ల మంటలు బయలుదేరినట్లు బ్రిటిషు ప్రకటనలో కలదు. శనివారం రాత్రి టోబ్రూకులోనున్న శత్రుమోటారుశకటముల మొత్తము బాంబులదెబ్బలవల్ల ధ్వంసమైనవి. పెట్రోలు నావ బ్రద్దలైనదికూడ అప్పుడే.

ఆనాటి రాత్రి మెర్సాన్మట్రూలో టాంకుల దళములమీద బాంబులు కురిసినవి.

ఆదివారంనాడు జరిగిన విమానదాడులన్నిటిలో ఎల్ డాసా మీద జరిగినదాడి చాలా ఫలకరమైనది అచ్చటి విమానాశ్రయములో చాలా శత్రువిమానములుండెను. ఆ సమయమునసే కొన్ని శత్రుబాంబర్లును, సైనికులను కొనివచ్చు విమానములును ఆ విమానాశ్రయములో దిగుటకై వచ్చుచుండెను. శత్రువిమానములతో పోరుటకును, క్రిందకు బాంబులు వర్షించుటకును గూడ సమర్థులైన బ్రిటిషు ఫైటరు-బాంబరు విమానములు క్రొత్తగా వచ్చుచున్న ఈ జర్మను విమానముల నటకాయించి ఒక బాంబరును, పైకులు గల అనేక విమానములను అవలీలగా కూల్చెను. తత్ఫలితముగా ఆ ప్రదేశము మీద బాంబులు వేసి దానిలోనున్న శత్రు విమానములలో మానవసంచారము నాశనము చేసెను.

బ్రిటిషు సైన్యమున్నస్థలమునకు సమీపమున శత్రుసైనికులను ఛేదనవేయుటకు పంపవచ్చు మోటారు శకటముల గుంపులపై జరిగిన అత్యుగ్రమగు విమానదాడి ఫలితముగ బ్రిటిషు సైన్యము కన్నుల పండువుగా గమనించుచుండెను.

యుద్ధరంగము యొక్క దక్షిణభాగమున బాంబు దెబ్బలు తినిన జర్మను టాంకులు విలవిలవలె మండసాగినవి. ఫిరంగులను లాగికొని పోవుచున్న మోటారు శకటమునకు దెబ్బ తగిలినది.

ఈజిప్టు దేశీయుల సహాయము

కైరో, జూలై 20:—

బ్రిటిషువారు వెనుకకు వచ్చి వేసినతర్వాత ఈజిప్టు దేశీయులను రైల్వే పనివారు మెర్సా మట్రూనుండి అలామీనకు పోవు రైలు మార్గమును నాశనము చేసి జర్మను పురోగమనమును ఆలస్య పరచిరి. అసాయమున పరకు గొనక నియచేసిన ధీరకృత్యమునకు ఈజిప్టు ప్రభుత్వము వీరిని బహూకరించెను.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, జూలై 21:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిన్ పప్పు ఆఫీసురకం 46-8-0
47-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం 96-0-0 97-0-0
ఎక్సు సెల్లర్ 100-0-0
టెంకాయనూనె 38 పౌనులుగల
డబ్బా 1-కి 12-8-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సు సెల్లరు
ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది
1-వ రకం 134-0-0

చక్కెర

ప్యాకి యస్. యఫ్. ఓ. ఆర్.
నెల్లికుప్పం 32-2-9
మదరాసు ధర 34-2-9
"సామర్లకోట" ప్లాకు లేదు
"ఉయ్యూరు" ,,
"పక్రి" 37-5-9
"మాండ్యా" 36-12-9
"పెరియపూరు" 37-9-9
"కాన్‌పూరు" (గ్యాలామక్కు) 37-1-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూలై 21:— 12-30 నం.
సవరము 1-కి (బంగారు) 38-14-0
సవరము 1-కి (చిల్లరగాను) 38-15-0
మింటు బార్ గోల్డు తులి 1-కి (రెడి) 51-10-0
,, ,, (వాయి) 51-14-0
గోల్డుమూసా తులము 1-కి 51-4-0
సీమ వండి తులము 100-కి (రెడి) 85-10-0
వెండి ,, (వాయి) 84-2-0
వెండి తులం 1-కి 0-14-0

Rs. 5000 REWARD



డిసెంబరు మునిపుంగ పునికి కనిపెట్టబడినది. రసవిసారులు చేర్చక కస్తూరి, బంగారు, కీరువలయ పర్వత సమూలిక తో ముపతిలినము లోకములో పోరుండి చేయుటకు, పిర్యపటుత్వము లేనిదాంకి పిర్యత్వ కలిగించుటకు, సంతాన ప్రాప్తిలేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించి ఈ మహాయోగరాజము వెల్లడిచేయుట కవ కాశము కలిగించితిమి.

నూనెలు లేకోకో డబ్బు పంపనవలెను. గంటలో నిర్మలమగు పట్టివరచి ఉల్లాసము కలిగించును. 60 మాత్రలు రు. 5, ఔషధములు సెంటెడ్ (కేసు రు. 3 సీసా (పైపూతకు)

Dr. A. S. Murthy, Chicacole.

భువనపానలేహ్యం 4.

శుక్రధాతుర్బలత్వము, నపుంసకత్వము, కఫము మొదలగు వాటిని ఖండించి రక్తవృద్ధినిచ్చును. తులి 20॥ రు 1/4 పౌండ్కి ప్రత్యేకము. పి. శి. ఏ. అంకుశ్రీ, ఆయుర్వేదసమాజం, పెరిచేపి, నెల్లూరుజిల్లా.

రూ. 70,000/-ల విలువగల ఆభరణములు ఇచ్చివేయబడుచున్నవి.

ప్రపంచములో రివ్వ ... అద్భుతి పరిశోధనయనను మా "అమెరికన్ న్యూగోల్డు" ... కెట్టి ఉపోద్ఘాతము అక్కరలేదు. అది ఇండియాలో అంతటను పేర్వడసినది. ఎన్నతికి మాయతుండనుండు కెమికల్ బంగారము మీకొక్కటే. దానినుండి నాజూకైన ఆభరణములు చేయుపీలగును. అది ప్రజలచేతను, పత్రికలచేతను యేకగ్రీవముగ పొగడ్తల బడసినది. మా యీ "అమెరికన్ న్యూగోల్డు"ను ఇంకనూ వ్యాపింపజేయుటకు 6 తులముల అమెరికన్ న్యూగోల్డు, ఒకజత ఫాన్సీగాజులు, ఒకజత చెవిపోగులు, 2 చేతి ఉంగరములు గల ఒక శాంపిలు సెట్టును, యీ తగ్గింపు తీసివేయకమును పేర్వాసుకొనువారికి పంపుదుము.

ఉచితము:—బొమ్మల క్యూటలాగు పూర్తి వివరములతో ఉచితముగా పంపబడును.

NEW GOLD SUPPLY COMPANY,
(A.Pt.M.) P. B. No. 232, LAHORE. 1 (2-94)

స్త్రీలకు కుటుంబవ్యాధి, ఋతుసంబంధమైన జబ్బులు, వంధ్యత్వము, గర్భస్రావము, గర్భాశయసంబంధమయిన వ్యాధులు

సుందరి సంజీవని

(ఏనుగ మార్కు)

వాడినచో అమోఘముగా తుదుర్వబడును.

వెల:—సీసా 1-కి రూ. 1, 3 సీసాలు రూ 2-10 లు.

మకరధ్వజ వటి

(బంగారు మిళితమైనది)

ఇంద్రియస్థలనము, స్వప్నస్థలనము, పుంస్త్వహీనత, నరముల బలహీనతకు శ్రేష్టమయినదిగా నిరూపింపబడినది.

వెల:—30 మాత్రల సీసా ఒకటికి రూ. 3.

UNJHA PHARMACY

ఉంఝా ఫార్మసి

గాంధీరోడ్, అహమ్మదాబాదు, బొంబాయి 2, పూనా సిటీ, ఉంఝా.

ఏజంట్లు:— వెంకటేశ అండ్ కో., ట్రంక్‌రోడ్, నెల్లూరు.

షరా:— అన్నిచోట్ల ఏజంట్లు కావలెను. కోరువారికి ధరల జాబితా ఉచితము.

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టునట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సందేహముగా పోవును. చెవిటివారు స్వచ్ఛముగా వినగలరు. చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తి చెవుడైనను, తీవ్రమైన చెవుడైనను, జ్వరములవలనగాని, నరములబలహీనతవలనగాని గొంతునవలనగాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానము లేకుండ మానును. నీటిలోకాపుటకూడ అగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును. ఈఔషధముచే నేనపుడేలు చెవిటివారు బాగుగా వినగల్గుచున్నారు. ధర రు. 5 పోస్టేజి అ. 9.

ఏజంట్లు:—ఆప్పా అండు కంపెనీ, 16, సేలంస్ట్రీట్, కీల్పాక్, మద్రాసు.

గెల్వుడు

మొదటి బహుమతి రు. 10,000

చిక్కులలోనున్న సోదర, సోదరీమణులకు తోడ్పడుడు

అంతేగాక

ఒకటి, రెండు, మూడు, నాల్గు తప్పుల యెంట్రీలకు కన్‌సోలేషన్ ప్రైజులు రూ. 10,000

ఈ సంస్థ ప్రభుత్వము, రెడ్‌క్రాస్ సొసైటీ, కాంగ్రెస్ హిందూమహాసభ, ముస్లిలీగుల తరఫున పనిజేయుచు, వాటినుంచి కొంత మొంద నిర్ణయించి, వారిచే సదరు రిలీఫ్ ఫండునకు పంపకము జేయించును.

అన్ని సరియైనసొల్యూషను 1942 సం॥ ఆగస్టు 18 వ తేదిన ప్రకటింపబడును. ఆంగ్ల దినపత్రికలన్నియు సదరు సొల్యూషనును ప్రకటింపప్రార్థన.

రక్షణార్థులకు, కాండిడేటులకు సాయము అవసరమైనంత కాలము యీపోటీ సాగింపబడుచుండును. కాని యీపోటీలో పాల్గొన నిష్టములేనివారు, యీదిగువ అడ్రసునకు, బహుమతులను, చందాలను పంపవలసినదిగా వినయపూర్వకముగా ప్రార్థించుచుంటిమి

నేషనల్ కమిటీ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ రెఫ్యూజీస్, ఇవాక్యూస్, న్యూ ఢిల్లీ.

ఒక అపూర్వమగు పోటీ.

ఈ సదుద్యమమునకు తోడ్పడి, మంచి బహుమతులను పొందుడు.

యిక్కడకు కత్తిరించిగాని లేక తెల్లకాగితముమీదగాని పంపుకొనుడు.

Competition No. 102. ఎంట్రీ ఫారము



పిల్లలకు

ఖాళీలు పూరించు పోటీ.

ఆఖరు తేదీ 15-8-42

పూరించు విధము:

1. అంకెలు, 1,2,3,4,5,6,7,8,9,0
2. ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.
3. ఖాళీగానున్న స్థలమును ఒకసంఖ్యతో నింపవలెను. ఆసంఖ్యకు యిరుప్రక్కల నున్న సంఖ్యలతో కలిపినచో మొత్తముసంఖ్య పది వరకు రావచ్చును, గాని ఆ వచ్చు సంఖ్య సరిసంఖ్యగా మాత్రముండవలెను.

అన్ని సరియైన స్క్వేరుసొల్యూషనుతో సరిపోవునట్లు సరియైన ఖాళీస్థలములో సరియైన అంకెలు జేయగల సామాన్యపుపిల్లవానికు మీకు రూ. 10,000/-ల మొదటి బహుమతి సంపాదించుచు. 1, 2, 3, 4 తప్పుల ఎంట్రీలకు రూ. 10,000/-ల కన్‌సోలేషన్ ప్రైజులు యివ్వబడును.

పెపసలుతో పూర్తిచేసిన, లేక అసంపూర్తి ఎంట్రీలు ఆమోదింపబడవు. పోయిన, తప్పిపోయిన, లేక ఆలస్యమైన ఎంట్రీలకు యీసంస్థకి బాధ్యతలేదు. గెల్వొందు పోటీదారుడు ఒక్క బహుమతిమాత్రమే పొందును. బహుమతుల మొత్తము దాదాపు వసూళ్లపై ఆధారపడియుండును. ఈసంస్థ యీవిషయములో ప్రకటించిన నిబంధనలకు పోటీదారుడు కట్టుబడియుండును.

ది నేషనల్ కమిటీ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ రెఫ్యూజీస్, యివాక్యూస్, న్యూ ఢిల్లీ.

ఈ సంస్థ యీసందర్భములో నియమించిన పరతులకు, నిబంధనలకు బద్ధుడై నేను యీ పోటీలో పాల్గొనుచున్నాను. ఈసంస్థయొక్క తీర్మానమే న్యాయనిర్ణాయకమైనది.

సంతకము _____

పూర్తి చిరునామా _____

ప్రవేశ రుసుము ఒక్క ఎంట్రీకి ఒక్క రూపాయి.

రుసుము యం. ఒ. లేక, పోస్టల్ ఆర్డరు లేక ఆఫీషియల్ రశీదు నెంబరు.....

.....

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.